

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :204 | ఆదివారం నవంబర్ 22, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

సవాళ్లకే సవాలు విసురుతా: ప్రధాని మోదీ

- గత 12 ఏళ్లలో ఎన్నో అవకాశాలకు ద్వారాలు తెరిచాం.
- 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు.
- సెమీకండక్టర్ రంగంలో భారత్ ముందంజ.
- రాబోయే రెండు దశాబ్దాలు దేశానికి కీలకం.
- 75 మంది విద్యార్థులతో మోదీ ముఖాముఖి.



తాను సవాళ్లకే సవాలు విసిరే వ్యక్తినని, అలా చేయడాన్ని ఎప్పుడూ ఆపలేదని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ తొలి ఐఐటీ.. పశ్చిమ బెంగాల్‌లోని 'ఐఐటీ- ఖరగ్‌పుర్' ప్లాటినం జూబ్లీ వేడుకలకు మోదీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. "ఒకప్పుడు స్వాతంత్ర్య సమరయోధుల కోసం నిర్బంధ శిబిరం ఉన్న ప్రాంతంలోనే ఐఐటీ ఖరగ్‌పుర్‌ను నిర్మించారు. 75 ఏళ్ల ప్రయాణంలో ఈ ఐఐటీ ఎన్నో మైలురాళ్లను చేరుకుంది. దేశాభివృద్ధిలో, ఆవిష్కరణ రంగంలో కీలక పాత్ర పోషిస్తోంది" అని ప్రధాని తెలిపారు. 2లో

ఐఐటీ ఖరగ్‌పుర్ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో మోదీ ప్రసంగం.

ఆ మాటలు నాకు నవ్వు తెప్పిస్తుంటాయి

అమిత్ షా



- 2014-2026 మధ్య ఈశాన్యంలో వేగవంతమైన అభివృద్ధి.
- మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు, రైల్వే కనెక్టివిటీ పెంపు.
- 11,200 మెగావాట్ల సియాంగ్ ప్రాజెక్టుకు చర్యలు.

2లో

భారీగా పతనమైన క్రిప్టోకరెన్సీ.. రెండేళ్ల కనిష్ఠానికి బిట్‌కాయిన్



ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టో కరెన్సీ విలువ భారీగా పతనమవుతోంది. బిట్‌కాయిన్ ధర రెండేళ్ల కనిష్ఠానికి పడిపోయింది. శుక్రవారం అమెరికా మార్కెట్లో 6 శాతం, శనివారం ఆసియా మార్కెట్లో మరో 5.7శాతం పతనమై బిట్‌కాయిన్ ధర 55,533 డాలర్లకు చేరినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 2024 సెప్టెంబర్ తర్వాత దీని విలువ ఇదే అత్యల్పం కావడం గమనార్హం. గతేడాది అక్టోబర్‌లో 1,26,000 డాలర్ల గరిష్ఠ స్థాయికి చేరిన బిట్‌కాయిన్ ధర.. ఏడాది వ్యవధిలోనే ఏకంగా 70 వేల డాలర్లకు పైగా 2లో

పెళ్లికి పిలిస్తే

అడ్డమైన రాతలా?: చంద్రబాబు



- షర్మిల ఆహ్వానంపై తప్పుడు కథనాలంటూ మండిపాటు.
- రాజకీయాలు, వ్యక్తిగత బంధాలు వేరని వ్యాఖ్య.
- ఎమ్మెల్యేలకు స్థానిక ఫలితాలు మేలుకొలుపు.
- పనితీరుపై సమీక్షించి నిర్ణయాలు.
- పంచాయతీ ఎన్నికల్లో సమష్టి కృషికి పిలుపు.

అమరావతి: రాష్ట్రానికి ద్రోహం చేసేలా గొడ్డలి పార్టీ వ్యవహరిస్తోందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. పెట్టుబడులు తెస్తుంటే ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. విధ్వంసమే గొడ్డలి పార్టీ చరిత్ర అని విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు.

పెళ్లికి పిలవడమూ తప్పేనా?

" సాక్షి పత్రిక బాధ్యతారాహిత్యంగా వార్తలు రాస్తోంది. పెళ్లికి ఆహ్వానపత్రిక అందిస్తే సొంత చెల్లిపై అడ్డమైన రాతలు రాస్తారా? కుమార్తె పెళ్లికి షర్మిల నన్ను ఆహ్వానిస్తే రోత రాతలేంటి? రాజశేఖర్‌రెడ్డి, నేను మంచి స్నేహితులుగా ఉన్నాం. రాజకీయ వైరుధ్యాలు ఉన్నా.. మా మధ్య మానవ సంబంధాలు దెబ్బతినలేదు. 2లో



కళా సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలకే

కాళోజీ కళాక్షేత్రం

హనుమకొండ కలెక్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

ప్రజా కవి కాళోజీ నారాయణరావు స్మారకార్థం నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని కళా, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకే కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను ఆదేశించారు. కాళోజీ కళాక్షేత్రంలోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలిస్తున్నారనే వార్తల నేపథ్యంలో సీఎం స్పందించారు. కళాక్షేత్రంలోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలించవద్దని సీఎం ఆదేశించారు. కాళోజీ ఫౌండేషన్ సభ్యులతో చర్చించి కళాక్షేత్రంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను చర్చించి ఖరారు చేయాలని కలెక్టర్ ను సీఎం ఆదేశించారు.

కారులో సీక్రెట్ అర..
25 బంగారు బిస్కెట్లు స్వాధీనం



హైదరాబాద్: కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. కారు ల్యాంప్ వెనుక ప్రత్యేక అరను ఏర్పాటు చేసుకుని తరలిస్తున్న రూ.3.83 కోట్ల విలువైన పుత్తడిని స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 19న కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న కారును తనిఖీ చేశారు. కారులోని ఇద్దరిని అదుపులోకి తీసుకుని పరిశీలించగా.. వాహనం వెనుక టెయిల్ ల్యాంప్ భాగంలో ఎవరికీ అనుమానం రాకుండా ప్రత్యేకంగా తయారు చేసిన రహస్య అర కంట పడింది. అందులో టేప్‌తో చుట్టి ఉన్న మూడు ప్యాకెట్లు గుర్తించి బయటకు తీయగా.. 25 బంగారు బిస్కెట్లు లభ్యమయ్యాయి. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి.. రవాణాకు ఉపయోగించిన కారును అధికారులు సీజ్ చేశారు.

హైదరాబాద్‌లో విచ్చలవిడిగా

డ్రగ్స్ సరఫరా



- యువతే దేశానికి అతిపెద్ద ఆస్తి.
- హైదరాబాద్‌లో విచ్చలవిడిగా డ్రగ్స్ చలామణి.
- మూతపడ్డ కంపెనీల్లో డ్రగ్స్ తయారీ.
- టెర్రస్‌లపై గంజాయి మొక్కల పెంపకం.

హైదరాబాద్: మన దేశానికి అతిపెద్ద ఆస్తి యువతే అని.. అయితే వారు డ్రగ్స్ బారిన పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పంజాబ్‌ను డ్రగ్స్ నిర్వీర్యం చేసిందని, హైదరాబాద్‌లో విచ్చలవిడిగా డ్రగ్స్ చలామణి అవుతున్నాయన్నారు. డ్రగ్స్ బారిన పడిన యువత మత్తులో ఏం చేస్తున్నారో వాళ్లకే తెలియడం లేదన్నారు. హైదరాబాద్‌లోని ఐటీ ఉద్యోగులు, యువత, మేధావులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి నిగమాగమంలో సిటీ కన్వెన్షన్ ఆన్ డ్రగ్ ఫ్రీ ఇండియా మెగా సదస్సులో ముఖ్య అతిథిగా కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

"హైదరాబాద్‌లో మూతపడ్డ కంపెనీల్లో డ్రగ్స్ తయారీ చేస్తున్నారు. నగరంలో పలుచోట్ల టెర్రాస్‌పైనా గంజాయి మొక్కలు పెంచుతున్నారు. యువతను రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. 2029 నాటికి డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది" అని కిషన్‌రెడ్డి అన్నారు. మన దేశాన్ని నాశనం చేయాలని ఇతర దేశాలు కుట్రలు చేస్తున్నాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. నషా ముక్త్ భారత్ సంకల్పం కోసం అందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని డ్రగ్స్ కేసులు నమోదు చేసింది..? ఎంత మందిని అరెస్ట్ చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

డేటింగ్ యాప్‌లో పరిచయం..
కత్తితో బెదిరించి దోపిడీ!



2లో

తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారు ఆభరణాలు..
ఓ భక్తుడి భారీ కానుక



2లో

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 22, 2026

సంపాదకీయం

‘ఇండియా’కు దారి చూపిన ఓట్ చోరీ



ఓట్ చోరీకి వ్యతిరేకంగా వెల్లువెత్తిన నిరసనలతో సర్ ప్రక్రియ పట్ల సుప్రీంకోర్టు దృక్పథం మారింది. 13.30 కోట్ల మంది పౌరులు ఓటుహక్కు కోల్పోయేందుకు కారణమైన ఆ సవరణ ప్రక్రియలోని విధి విధానాలు కొన్నిటిని రద్దు చేసేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సైతం నిర్ణయించి, దిద్దుబాటు చర్యలూ చేపట్టింది. నియమం ప్రకారం అయితే ఓటర్ల సంఖ్య వయోజన జనాభాకు ఇంచుమించు సరిసమానంగా ఉండి తీరాలి.

మరి సర్ ప్రక్రియ అమలుపూర్తయిన అనంతరం ప్రతి రాష్ట్రంలోను వయోజన జనాభా --ఓటర్ల నిష్పత్తి ఎలా ఉండనున్నది? ఆ నిష్పత్తి 100 శాతానికి చేరువలో ఉన్నట్టయితే తుది జాబితాలు లోపరహితమైనవని విశ్వసించవచ్చు. లేనిపక్షంలో అవి లోపభూయిష్ఠమైనవి అనేందుకు సంకోచించనవసరం లేదు.

ఓటర్ జాబితాల నుంచి తొలగింపునకు గురైన ఓటర్లలో (మృతులు మినహా) అత్యధికుల పేర్లు మళ్లీ జాబితాలలో చేరనున్నాయి. తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి, తప్పులు జరిగి ఉంటే వాటిని సరిదిద్దుతారని, ఈసీఐ ఇచ్చిన హామీ ద్వారా సర్ తుది జాబితాలు సక్రమంగా ఉండేందుకు అవకాశమున్నదనే నమ్మకం కలుగుతోంది. మంచిదే. అయినా, సర్ రాజ్యాంగవిహితంగా అమలవుతున్నదని మొదటినుంచీ వాదించిన ఈసీఐ ఇప్పుడు ఈ చర్యలు ఎందుకు తీసుకుంటున్నట్టు? తన తప్పులకు ప్రాయశ్చితం చేసుకుంటోందా? లేక, సర్‌లో అన్యాయం కొనసాగితే ప్రజలు మరింతగా ఆగ్రహ భార్గవులు అవుతారని భయపడిందా? ఏమైనా కావచ్చు కానీ ఒకటి మాత్రం స్పష్టం: తొలగింపులకు గురైన ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలలో చేర్చడం వల్ల ఓట్ చోరీ వ్యతిరేక ఉద్యమం 2029 నాటికి తన ప్రభావశీలతను పూర్తిగా కోల్పోవడం ఖాయమని భారతీయ జనతా పార్టీ విశ్వసిస్తున్నది.

2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో ‘భారత రాజ్యాంగం ప్రమాదంలో పడింది’ అన్న అంశం ప్రజలను అమితంగా కలవరపరిచింది. స్వాతంత్ర్య నిర్మాతలు, గణతంత్ర రాజ్యాంగ వ్యవస్థాపకుల ఆశయాలు, అభీష్టాలు వమ్మయిపోతున్నాయనే భావన ప్రజల మనసుల్లో నెలకొన్నది. దీనికితోడు అవధులు లేని అవినీతి, అదుపు లేని ధరల పెరుగుదల, పెచ్చరిల్లిన నిరుద్యోగం, గ్రామీణ శ్రామిక, పట్టణ కార్మిక జనావళికి ఎదుగూ బొదుగూ లేని వేతనాలు, వ్యవసాయ ఆదాయాలు తగ్గిపోవడం, రోడ్లు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కొరవడడం, సమాజ జీవితంలో సర్వత్రా నేరపూరిత కార్యకలాపాలు పెరిగిపోవడం మొదలైనవి అన్ని రాష్ట్రాల ప్రజలనూ వేధించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వ ప్రతిష్ఠ మసకబారింది. అయితే ప్రజల అసంతృప్తి, ఆగ్రహం ఆ ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగించలేకపోయాయి. ఎన్నికల పూర్వ, అనంతర పొత్తులతో ఎన్డీఏ సర్కార్ 293 మంది సభ్యుల మద్దతును కూడగట్టుకున్నది. ప్రతిపక్ష ఇండియా కూటమికి 234 స్థానాలు వచ్చాయి. ‘రాజ్యాంగం ప్రమాదంలో పడింది’ అన్నది సత్యదూరం కాదు కనుకనే అసంఖ్యాక ప్రజలు ఆ వాస్తవాన్ని విశ్వసించారు. ఆ ఆరోపణతో ఇండియా కూటమి నిర్వహించిన ఉద్యమానికి పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. అయినప్పటికీ ఎన్నికలలో పరిస్థితులు ఇండియా కూటమికి అనుకూలంగా పరిణమించలేదు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ మళ్లీ అధికారంలోకి రాగలిగింది.

ఈ నవంబర్ తొలినాళ్లలో అమెరికా కాంగ్రెస్‌కు జరిగిన మధ్యంతర ఎన్నికలలో కూడా ఇటువంటి పరిణామాలే సంభవించడం గమనార్హం. రిపబ్లికన్ పార్టీ ‘మాగా’ (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) ప్రచారానికి డెమొక్రాట్లు దీటుగా ప్రతిస్పందించారు. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రాజ్యాంగ విరుద్ధ పాలనాశైలి అమెరికన్ ఓటర్లను మనస్తాపానికి గురిచేసింది. ట్రంప్ అప్రజాస్వామిక పాలనను నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసిన అంశాలు రెండు: ఒకటి యుద్ధం, మరొకటి ధరలు అందుబాటులో లేకుండాపోవడం. అత్యధిక ఓటర్లకు ఆహారం, ఇంధన ధరలు, గృహ వసతి వ్యయాలు భరించలేని స్థాయిలో పెరిగిపోయాయి. రోజువారీ జీవితం దుర్భరమైపోవడానికి ట్రంప్ విధానాలే కారణమని అమెరికన్లు విశ్వసించారు. గాజా (పాలస్తీనా)పై ఇజ్రాయెల్ దాడుల్లో వేలాది అమాయక ప్రజలు హతమారిపోవడం, ఆ ప్రాంతం పూర్తిగా విధ్వంసమవడం అమెరికా ఓటర్లను కలవరపరిచింది. ఇజ్రాయెల్‌తో కలిసికట్టుగా ఇరాన్‌పై ట్రంప్ యుద్ధానికి వెళ్లడంవల్లే తమకు కష్టాలు దాపురించాయని వారు గట్టిగా భావించారు. యుద్ధం కారణంగా చమురు రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధి మూతపడడం, అనేక దేశాలకు వ్యతిరేకంగా ట్రంప్ విచక్షణారహితంగా విధించిన సుంకాలతో స్వదేశంలో ధరలు అలవికాని విధంగా పెరిగిపోయాయని, ట్రంప్ పాలన తమకు కష్టనష్టాలనేకానీ కనీస శ్రేయస్సును ఇవ్వడం లేదని అమెరికన్లు నమ్ముతున్నారు.

భారత్‌లో కూడా అటువంటి పరిస్థితులే ఉన్నాయి. ఆహార ధరలు పెరిగిపోయాయి. టోకు ధరల సూచీ ద్రవ్యోల్బణం 12.3శాతంగా ఉండగా, వినియోగదారుల ధరల సూచీ ద్రవ్యోల్బణం ఆర్బీఐ నిర్దేశించిన గరిష్ఠ పరిమితిని దాటి 6.1శాతంగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణం 8.9శాతం. ఒక ప్లేటు శాకాహార భోజనం ధర ఐదు సంవత్సరాల క్రితం రూ.30.80 ఉండగా ఈ నవంబర్‌లో రూ.41.90కి చేరింది. వాస్తవ వేతనాలు స్తంభించిపోయాయి. కుటుంబ పొదుపులు తగ్గిపోయి రుణాలు పెరిగిపోయాయి. అధికారిక సమాచారం ప్రకారమే నిరుద్యోగం పట్టణ ప్రాంతాలలో 6.7శాతం, గ్రామీణ ప్రాంతాలలో 4.2శాతం. శాశ్వత ఉద్యోగాలు ఎవరికీ దొరకడం లేదు.

ముందున్నది ముసళ్ల పండుగే. ద్రవ్యోల్బణం రేటు, నిరుద్యోగం రేటు మరింతగా పెరగనున్నాయి. ఆర్బీఐ త్వరలోనే రెపో రేటును 5.50శాతం నుంచి 5.75 లేదా 6శాతానికి పెంచే అవకాశమున్నది. పీఎల్ఐ పథకాలు (ఉత్పత్తిని పెంపొందించేందుకు ఉద్దేశించిన ప్రోత్సాహకాలు) సత్ఫలితాలనివ్వడం లేదని అధికారిక సమాచారమే స్పష్టం చేసింది. స్థూల దేశీయోత్పత్తిలో తయారీ రంగం వాటా 14శాతం వద్దనే నిలిచిపోయింది. ఈ పరిస్థితుల్లో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం రేటు మరింతగా పెరగకుండా ఎలా ఉంటాయి? ద్రవ్యలోటు, వాణిజ్యలోటు (ముఖ్యంగా చైనాతో), ప్రైవేట్ పెట్టుబడుల కొరత, ప్రభుత్వ మూలధన వ్యయాల తగ్గుదల, మందకొడి డిమాండ్ మొదలైనవి మన ఆర్థిక వ్యవస్థను పీడిస్తున్నాయి. అయితే ప్రభుత్వం జీడీపీ వృద్ధిరేటు పెరుగుదల గురించి లేని గొప్పలు చెబుతోంది. వికసిత్ భారత్ గురించి ప్రధానమంత్రి, మంత్రులూ ప్రతిరోజూ మాట్లాడుతున్నారు. లగ్జరీ కార్లు, నగరాల శివార్లలో ఖరీదైన బహుళ అంతస్తుల నివాస గృహాల గురించి రోజూ పత్రికలలో మిరుమిట్లు గొలిపే వాణిజ్య ప్రకటనలు వెలువడుతున్నాయి. ఇక ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరుగుతున్న పెట్టుబడుల సదస్సుల గురించి చెప్పనవసరమే లేదు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు దేశంలోకి ప్రవహిస్తున్నాయని పాలకులు ఘనంగా ప్రకటిస్తున్నారు. ప్రజలు వీటిని ఒక తమాషా వ్యవహారంగా పరిగణిస్తున్నారు.ప్రజలు కోరుతున్నదేమిటి? ఉద్యోగాలు, వేతనాలు, తాగునీరు, విద్యుత్తు, రోడ్లు మొదలైనవి కదా. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దాదాపుగా నిలిపివేశారు. కాయకష్టంతో బతికేవారు అటువంటి ఆసరాకు ఆరాటపడుతున్నారు. పీఎల్ఐ పథకాలు వైఫల్యాల పుట్టలు. నైపుణ్యాల అభివృద్ధి పథకం అంతకుమించిన వైఫల్యం. తాగునీరు (జల్ జీవన్) పథకం ఎండిపోయింది. స్వచ్ఛ భారత్ మిషన్ ఒక ఘోర వైఫల్యం.ఓట్ చోరీ వ్యతిరేక ఉద్యమం ఇండియా కూటమికి కొత్త బలాన్ని సమకూర్చింది. ఎన్డీఏకు గట్టి సవాళ్లను విసిరే శక్తి ప్రతిపక్ష కూటమికి లభించింది. ఇది నరేంద్రమోదీని కలవరపెడుతోంది. గురువారంనాడు ఫిక్కీ వార్షిక సమావేశంలో ఆయన చేసిన ప్రసంగమే అందుకు నిదర్శనం. ఓట్ చోరీ ఉద్యమ అనుభవంతో ప్రజలు ఎదుర్కొంటున్న మరిన్ని సమస్యలపై పోరాడేందుకు ఇండియా కూటమి సమాయత్తమవాలి. అటువంటి పోరాటాలు చేసినప్పుడే తిరుగులేని రాజకీయశక్తిగా ప్రభవించడం సాధ్యమవుతుంది.

ఎడిటర్ చైతన్య

డేటింగ్ యాప్‌లో పరిచయం.. కత్తితో బెదిరించి దోపిడీ!

మొదటిపేజీ తరువాయి

పటమట: డేటింగ్ యాప్ ద్వారా పరిచయం పెంచుకుని, ఒంటరిగా కలిసేందుకు వచ్చిన వ్యక్తులను నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్లి కత్తితో బెదిరించి దోపిడీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పటమట పోలీసులు అరెస్టు చేశారు. శనివారం పటమట పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ దామోదర్ కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 20న బాధితుడు డేటింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అందులో ఓ వ్యక్తితో పరిచయం పెంచుకున్నాడు. ఇద్దరూ చాటింగ్ చేసుకున్న తర్వాత కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో నిందితులు బాధితుడిని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో బెదిరించి దోపిడీకి పాల్పడ్డారు. బాధితుడి నుంచి రూ.12 వేల నగదుతో పాటు బంగారు ఆభరణాలను అపహరించారు. ఈ ఘటనపై పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు షేక్ మున్నా (27), మహంకాళి శ్రీనివాస్ (28)లను శనివారం అరెస్టు చేశారు. వీరిలో ప్రధాన నిందితుడైన షేక్ మున్నాపై గతంలోనూ పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు ఉన్నట్లు గుర్తించారు. మరో నిందితుడిపై కూడా గతంలో కేసు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు.

డేటింగ్ యాప్‌ల ద్వారా పరిచయమైన అపరిచిత వ్యక్తులను నమ్మి ఒంటరిగా కలిసేందుకు వెళ్లవద్దని ఏసీపీ దామోదర్ సూచించారు. ముఖ్యంగా నిర్మానుష్య ప్రాంతాల్లో కలవడం ప్రమాదకరమన్నారు. వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు, వివరాలను అపరిచిత వ్యక్తులతో పంచుకోవద్దని, బ్యాంకు వివరాలు, ఓటీపీలు, యూపీఐ పిన్‌లను ఎవరికీ వెల్లడించకూడదని హెచ్చరించారు. ఇలాంటి యాప్‌ల ద్వారా పరిచయమై ఎవరైనా బెదిరింపులకు, దోపిడీలకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో 112కు, సైబర్ ఆర్థిక మోసాల విషయంలో 1930కు కాల్ చేయాలని ఏసీపీ సూచించారు. ఈ సమావేశంలో సీఐ పవన్ కిషోర్, ఎస్సై హరికృష్ణ పాల్గొన్నారు.

భారీగా పతనమైన క్రిప్టోకరెన్సీ.. రెండేళ్ల కనిష్ఠానికి బిట్‌కాయిన్

మొదటిపేజీ తరువాయి

మొత్తం క్రిప్టో మార్కెట్ విలువ 7.58 శాతం పతనమై 1.95 ట్రిలియన్ డాలర్లకు చేరినట్లు కాయిన్ మార్కెట్ క్యాప్ తెలిపింది.

ఏఐ యుగంలోనూ మనుషులదే కీలక పాత్ర

ఇటీవలి కాలంలో బిట్‌కాయిన్ మార్కెట్ తీవ్ర అనిశ్చితి ఎదుర్కొంటోంది. ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో ప్రతికూలతలు, రిస్క్ ఎక్కువగా ఉండే క్రిప్టోకరెన్సీల నుంచి మదుపర్లు తమ పెట్టుబడులను మళ్లించడం, పెరుగుతున్న రుణ వ్యయాలు ఇందుకు కారణంగా మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మరోవైపు ఇటీవల క్రిప్టో ఎక్స్చేంజీ బైనాన్స్ హ్యాకింగ్‌కు గురికావడం.. బిట్‌కాయిన్ సహా ఇతర డిజిటల్ టోకెన్స్‌పై ప్రభావం చూపింది. ఇక, క్రిప్టో కరెన్సీ విషయంలో నిబంధనలు సడలిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతంలో సంకేతాలు ఇచ్చారు. కానీ, ఇటీవల యూఎస్ మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్లు విజయం సాధించడంతో అక్కడ క్రిప్టో రంగానికి అనుకూలమైన పరిస్థితులు ఉండవన్న ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే పెట్టుబడిదారుల్లో నెలకొన్న అనిశ్చితి బిట్‌కాయిన్ క్షీణతకు కారణమవుతోంది.

బిఆర్ఎస్ అధికారంలోకి వస్తున్నది

ఖైరతాబాద్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, శ్రీనాథ్, ఇతర నాయకులకు గులాబీ కండువాలు వేసి దీ=నా పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి, బిఆర్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

హైదరాబాద్ నవంబర్ 21 జన తెలంగాణ

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పని అయిపోయింది, బిఆర్ఎస్ అధికారంలోకి వస్తున్నది అని చెప్పడానికి తెలంగాణ భవన్ లో ప్రతిరోజు జరుగుతున్న చేరికలే నిదర్శనం. అని తెలిపారు పార్టీ మారిన దానం నాగేందర్ ను హైకోర్టు డిస్కాలిఫై చేసింది. రేపో మాపో ఎన్నికలు రాబోతున్నాయి.అన్ని సర్వేల్లో తేలుతున్నది రాష్ట్రంలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని. కేసీఆర్ ప్రభుత్వమే అని.ఏ పార్టీలు, ఏ ఏజెన్సీ సర్వే చేసినా ఇదే రిపోర్టు వస్తున్నదనీ అన్నారు రేవంత్ రెడ్డిని మనం కాదు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలే పొట్టు పొట్టు తిడుతున్నరు.కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మళ్లా కాంగ్రెస్ అధికారంలోకి రాదు అంటున్నడు.5లక్షల కోట్ల అవినీతికి రేవంత్ పాల్పడ్డడు అంటున్నడు. అని తెలిపారు ఇంకో ఎమ్మెల్యే 20శాతం లంచం ఇస్తేనే పని అవుతుందని అంటున్నడు.వాళ్ల ఎమ్మెల్యేలే తిరగబడుతుంటే ఆసహనానికి లోనవుతున్నడు. కంట్రోల్ తప్పి మాట్లాడుతున్నడనీ మా కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు పిచ్చి కుక్క కరిచింది, వీళ్లను తీసుకుపోయి ఎర్రగడ్డ ఆసుపత్రిలో వేయాలంటున్నడు.రేవంత్ పిచ్చి ఎంత పీక్స్ కు పోయిందో అర్థం అవుతున్నది.ఎర్రగడ్డల వేయాల్సి వస్తే మొదలు రేవంత్ రెడ్డిని వేయాలనీ సిద్దిపేటలో ఇందిరమ్మ బీమా అని పెట్టి ఒక్క మాట మాట్లాడలేదు.అభివృద్ధితో కేసీఆర్ హైదరాబాద్ ఖ్యాతిని పెంచారన్నారు రేవంత్ ఇప్పుడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని దెబ్బతీసిండు.హైదరాబాద్ లో ఉన్నానా, న్యూయార్క్ లో ఉన్నానా అని నాడు సూపర్ స్టార్ రిజినీ కాంత్ అన్నడు. అని కేసీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీ అంతగా పెంచిండు.రేవంత్ హైదరాబాద్ బ్రాండ్ దెబ్బ తీసిండు.కేసీఆర్ గారు ఉండగా నీళ్లకు బాధ లేదు, కరెంట్ బాధ లేదు, హైదరాబాద్ ప్రజలు సంతోషంగా ఉన్నరు.రేవంత్ పాలనలో రోజుకు 80వేల వాటర్ ట్యాంకర్లను కొనే పరిస్థితి. అని పేర్కొన్నారు కేసీఆర్ గారు గోదావరి, కృష్ణా నీళ్లను తెచ్చి నీటి సరఫరా చేసిండు.ఇప్పుడు నీటి కొరత. అని కేసీఆర్ ఉచిత నల్లా ఇస్తే, ఇప్పుడు ఉత్త నల్లా అయ్యింది.సర్ చార్జీల పేరిట అడ్డగోలుగా కరెంట్ చార్జీలు పెంచిండు రేవంత్.పీజేఆర్ ఉన్నప్పుడు ఖాళీ బిందెల ప్రదర్శన ఉండే. బిఆర్ఎస్ పాలనలో బండ్ అయ్యిందన్నారు మళ్లా కాంగ్రెస్ వచ్చింది నీళ్ల బిందెలు వచ్చినయి. కరెంట్ కోతలు మొదలైనయి. అని రాష్ట్రానికి రెండేళ్ల నుంచి పరిశ్రమలకు కార్యదర్శి లేడు. ఐటీకి సెక్రెటరీ లేడు. నువ్వేం పరిశ్రమలను ఆకర్షిస్తవు నీ బొంద రేవంత్ రెడ్డి.చీఫ్ సెక్రెటరీకి ఇంచార్జీ ఇచ్చారు. వారికి సమయం ఉంటుందా? దృష్టి పెట్టగలరామీరు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీ గురించి మాట్లాడుతారాగతేడాది తెలంగాణ రైజింగ్ పెట్టావు. ఎన్ని పరిశ్రమలు వచ్చినయి వైట్ పేపర్ విడుదల చేయి. అని కేసీఆర్ 10లక్షల సీసీ కెమెరాలు పెట్టించారు. అందులో ఈరోజు 5లక్షల సీసీ కెమెరాలు పని చేయని పరిస్థితి.నువ్వే హోం మంత్రివి, నువ్వే ముఖ్యమంత్రివి శాంతి భద్రతలు లేవు. అని అన్నారు మున్సిపాలిటీలో చెత్త ఎత్తుత లేవు అంటడు రేవంత్ రెడ్డి. నువ్వే మున్సిపల్ మంత్రి అని హైదరాబాద్ లో ఎక్కడ చూసినా తాగు నీటి సమస్య, దోమల సమస్య. అని ఉన్న నగరాన్ని పట్టించుకునే చేతగాదు ఫ్యూచర్ సిటీ గురించి మాట్లాడుతున్నవు.ఒక్క హైదరాబాద్ లోనే 300 బస్తీ దవాఖానలు ప్రారంభించినం.టి డయాగ్నిస్టిక్ సెంటర్లు పెట్టి 147 రకాల పరీక్షలు చేసినం. అని ఇప్పుడు బస్తీ దవాఖానల్లో గోలీలు కూడా లేవు. బీపీ షుగర్ గోలీలు ఇవ్వని సర్కార్ ఇది.కేసీఆర్ కిట్ బంద్, న్యూట్రీషన్ కిట్ బంద్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు బంద్ అయిన పరిస్థితి. అని మండిపడ్డారు టిమ్స్ ఎల్బీ నగర్, టిమ్స్ సనత్ నగర్, టిమ్స్ అల్వాల్ మూడేళ్లుగా ఏమైంది.ప్రారంభించిన టిమ్స్ సనత్ నగర్ లో డాక్టర్లు లేరురేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి కానీ రేవంత్ బిడ్డ కార్పొరేట్ స్కూళ్లు ప్రారంభిస్తున్నదనీ ఆరోపించారు అంటే నువ్వు విద్యాశాఖ మంత్రిగా నువ్వు ఫెయిల్ అయినట్లా. అని ప్రభుత్వ విద్యా వ్యవస్థను నువ్వు బాగు చేసుంటే, నీ బిడ్డ హైదరాబాద్ చుట్టూ కార్పొరేట్ స్కూళ్లు ఎందుకు పెడుతున్నది.మెగా డీఎస్సీ అని దగా డీఎస్సీ చేసినవు. అని రెండు లక్షల ఉద్యోగాలు అని 16,000 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు.మేం దిగిపోయిన నాడు 43లక్షల పెన్షన్లు ఉండే. 17 లక్షల కొత్త పెన్షన్లు ఇచ్చినం. అని గుర్తు చేశారు నువ్వు 4లక్షలు తీసేసి, 4లక్షలు కొత్తగ ఇచ్చినవు. నువ్వు ఇచ్చింది గుండు సున్నా4వేల పించన్ అని అవ్వాతాతలను కూడా మోసం చేసినవు.విద్యార్థులకు ఫీజు రియింబర్స్ మెంట్ ఇవ్వక చదువులు ఆగిపోతున్న పరిస్థితి. అని దుయ్యబట్టారు 20వేల కోట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తే, 600 కోట్లు కూడా ఇవ్వలేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని బిజేపీ, కాంగ్రెస్

సవాళ్లకే సవాలు విసురుతా: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

‘భారత్‌ను చూడండి’.. ఫెడ్ వడ్డీరేట్లపై ట్రంప్ విమర్శలు

“గత 12 ఏళ్లలో ఎన్నో అవకాశాలకు ద్వారాలు తెరిచాం. పేద ప్రజలను శక్తిమంతం చేశాం. పేదరిక నిర్మూలన అంశం గతంలో ఎర్రకోట వేదికగా ప్రసంగాలు, దస్త్రాల రూపకల్పనకే పరిమితమైంది. కానీ, గత 12-13 ఏళ్లలో 50 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని ఇటీవల ప్రపంచ బ్యాంక్ నివేదిక తెలిపింది. మా ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఇది సాధ్యమైంది. నేను సెమీకండక్టర్ మిషన్ గురించి మాట్లాడినప్పుడు.. చాలామంది ఆలస్యమైందన్నారు. కానీ.. ఇప్పుడు ఈ రంగంలో మనం ముందున్నాం. రాబోయే రెండు దశాబ్దాలు విద్యార్థులతోపాటు దేశానికీ ఎంతో కీలకం” అని మోదీ పేర్కొన్నారు.

75 మంది విద్యార్థులతో ముచ్చట..

1951లో స్థాపించిన ఐఐటీ ఖరగ్‌పుర్‌కు ప్రధాని మోదీ రావడం ఇదే తొలిసారి. 75 ఏళ్ల వేడుక సందర్భంగా స్మారక వెండి నాణేన్ని ఆయన ఆవిష్కరించారు. అంతకుముందు ‘75 వాయిసెస్ ఫర్ వికసిత్ భారత్’ కార్యక్రమం కింద 75 మంది విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఐఐటీ విద్యార్థుల ఆవిష్కరణలు, స్టార్టప్ అంశాలు, పరిశోధనా నమూనాలను పరిశీలించారు. ఇందులో వ్యవసాయం, వస్త్ర పరిశ్రమ, రోబోటిక్స్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్, డ్రోన్ సాంకేతికత, వైద్య రంగానికి సంబంధించినవి ఉన్నాయి.

ఐఐటీ ఖరగ్‌పుర్‌కు గూగుల్ రూ.46 కోట్లు..

అధునాతన ఏఐ పరిశోధన రంగంలో ఐఐటీ ఖరగ్‌పుర్‌కు 5 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.46 కోట్లు) అందించేందుకు టెక్ దిగ్గజం గూగుల్ ముందుకొచ్చింది. “భారతీయ భాషలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల్లో ఐఐటీ ఖరగ్‌పుర్ అద్భుతమైన కృషి చేస్తోంది. దీన్ని వేగవంతం చేసేలా సహకరించేందుకు గూగుల్ సిద్ధంగా ఉంది. ఈ విద్యాసంస్థ నా జీవితాన్ని తీర్చిదిద్దినట్లే.. మా సంస్థ సహకారం రాబోయే తరాల విద్యార్థుల భవిష్యత్తును మారుస్తుందని ఆశిస్తున్నాను” అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. ఏఐ ప్రయోజనాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ చేరాలన్న ప్రధాని మోదీ ఆశయాలకు ఇలాంటి కార్యక్రమాలు సాయపడతాయని తెలిపారు.

ఆ మాటలు నాకు నవ్వు తెప్పిస్తుంటాయి

మొదటిపేజీ తరువాయి

భారతదేశ చరిత్రను ఎప్పుడు రాసినా.. 2014-2026 మధ్య కాలంలో ఈశాన్య ప్రాంతాల అభివృద్ధిని సువర్ణాక్షరాలతో లిఖిస్తారని హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతానికి మోదీ ప్రభుత్వం ఏమి చేసిందని పార్లమెంటులో కాంగ్రెస్ నాయకులు మాట్లాడే మాటలు నవ్వు తెప్పిస్తుంటాయన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో మౌలిక సదుపాయాల కల్పన, విమానాశ్రయాలు, రైల్వే కనెక్టివిటీతో ఈశాన్య ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. 11,200 మెగావాట్ల సామర్థ్యం గల ‘సియాంగ్ అప్పర్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్’ కు సంబంధించి ప్రజల్లో ఉన్న ఆందోళనలను త్వరలో తొలగిస్తామన్నారు. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే క్రమంలో.. ఆ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలు, మతపరమైన నమ్మకాలకు ఎటువంటి భంగం కలగకుండా చూసుకుంటామన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసినప్పటి నుంచి అక్కడ గణనీయమైన మార్పులు వచ్చాయని అమిత్ షా పేర్కొన్నారు. 35ఏళ్లకు పైగా అశాంతి, హింసాత్మక పరిస్థితులను చూసిన కశ్మీర్ లోయలో ప్రస్తుతం శాంతి నెలకొన్నదని తెలిపారు. ఇప్పుడు ఏ ఒక్క స్థానిక యువకుడికి ఉగ్రవాదంతో సంబంధం లేదన్నారు. కేవలం ఉగ్రవాదులను ఏరివేయడం ద్వారానే కాకుండా.. కశ్మీర్ యువతలో ఉన్న వివక్ష, పరాయీకరణ భావనలను అంతం చేయడం ద్వారా ఈ మార్పు సాధ్యమయ్యిందన్నారు. 2014 నుంచి ప్రధాని మోదీ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, శాశ్వత శాంతికి అవకాశాలను మరింత బలోపేతం చేశాయన్నారు.

పెళ్లికి ఆహ్వానిస్తే సొంతచెల్లిపై అడ్డమైన రాతలు రాస్తారా?: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఇంత దారుణంగా బంధాలను అవమానిస్తారా? రాజకీయాలు, వ్యక్తిగత సంబంధాలు వేరన్న కనీస జ్ఞానం కూడా లేదా? వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు.. షర్మిలతోపాటు, జగన్ పెళ్లికి కూడా నన్ను ఆహ్వానించారు. రెండు పెళ్లిళ్లకూ వెళ్లాను” అని చంద్రబాబు అన్నారు.

ఎమ్మెల్యేలకు మేలుకొలుపు కావాలి

స్థానిక ఎన్నికల ఫలితాలు కొందరు ఎమ్మెల్యేలకు మేలుకొలుపు కావాలని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కొందరి పనితీరును ప్రజలు ఆమోదించలేదని భావించాలన్నారు. ప్రతి ఫలితాన్నీ విశ్లేషించి, అందుకు తగ్గట్టుగా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించేలా నేతలు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారు ఆభరణాలు..

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమల శ్రీవారికి ఓ భక్తుడు భారీ కానుక సమర్పించేందుకు సిద్ధమయ్యారు. 121 కిలోల బంగారంతో 9 సెట్లుగా ఉన్న 45 ఆభరణాలను భక్తుడు ప్రత్యేకంగా తయారు చేయించారు. వీటి విలువ సుమారు రూ.150 కోట్ల నుంచి రూ.160 కోట్ల వరకు ఉంటుందని అంచనా. తిరుమల చరిత్రలో స్వామివారికి అతిపెద్ద కానుక ఇదేనని తితిదే వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే తితిదే అధికారులతో మాట్లాడిన భక్తుడు.. ఈనెల 26న కానుకలను తితిదేకి అందించనున్నట్లు సమాచారం.

అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్



అయ్యప్ప భక్తులకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. ఇరుముడిని విమానంలో తీసుకెళ్లేందుకు ఈ ఏడాది కూడా కేంద్రం అనుమతించినట్లు రామ్మోహన్ నాయుడు ‘ఎక్స్’లో పోస్టు చేశారు. “అయ్యప్ప భక్తులు ఇరుముడిని తమ వెంట తీసుకెళ్లడం సంప్రదాయం. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, ఇరుముడిని విమాన క్యాబిన్‌లో తీసుకెళ్లేందుకు వరుసగా మూడో ఏడాది కూడా అనుమతులను కొనసాగిస్తున్నాం. ఈ పవిత్ర యాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులందరికీ ఆదేశాలు జారీ చేశాం” అని పేర్కొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 22, 2026

సంత్ సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన

హైదరాబాద్ నవంబర్ 21 తెలంగాణ

శంకర్ నాయక్, ఎమ్మెల్సీ మాట్లాడుతూ

26న మద్దిమడుగులో జరిగే సంత్ సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు. అని తెలిపారు

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ దేవాలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బంజారాలు కార్యక్రమానికి హాజరుకావాలన్నారు

రామచంద్ర నాయక్, ప్రభుత్వ విప్ మాట్లాడుతూ

డిసెంబర్ నాటికి ప్రజా ప్రభుత్వం మూడేళ్లు పూర్తి చేసుకోబోతుందన్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయి..

ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాలకు నేరుగా ప్రభుత్వం నుంచి లబ్ధి జరుగుతోందన్నారు

15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేశాం.

రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. అని

దాదాపు 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం..

20 లక్షల మందికి రైతు రుణమాఫీ ఇచ్చాం, రైతు భరోసా ఇస్తున్నాం.. అని

సన్న వడ్లకు ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తున్నాం.

సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం ఇస్తున్నాం.. అని

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌తో విద్యా ప్రమాణాలు పెంచుతున్నాం..

ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నాం. అని తెలిపారు

అన్ని వర్గాలు మా సీఎం రేవంత్ రెడ్డికి అండగా ఉంటున్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి సిద్దిపేటలో జనం బ్రహ్మరథం పట్టారు.

సీఎం రేవంత్ రెడ్డికి సిద్దిపేటలో వచ్చిన ఆదరణ చూసి అవాకులు, చెవాకులు పేలుతున్నారు.

బీఆర్ఎస్ హయాంలో అనేక హామీలు అమలు చేయకుండా వదిలేశారు

దళితులకు మూడెకరాలు అన్నారు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు అన్నారు.. ఏదీ చేయలేదు.

వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టి పోయారనీ మండిపడ్డారు

ముఖ్యమంత్రి పైన విమర్శలు చేస్తే ఆకాశం పైన ఉమ్మేసినట్లే.

తెలంగాణ ప్రజలు హర్షిస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం కడుపుకాలి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు

ఈ నెల 26న మద్దిమడుగులో సంత్ సేవాలాల్ విగ్రహ నిర్మాణానికి మా సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయబోతున్నారు..

ఆంజనేయ స్వామి విగ్రహం పక్కనే సంత్ సేవాలాల్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం..

మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 200 కోట్లను ఈ దేవాలయం కోసం కేటాయించారు.. ఇప్పటికే 38 కోట్లు మంజూరు చేశారు..

శంకుస్థాపనకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి



బంజారాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం. అని పేర్కొన్నారు

సంత్ సేవాలాల్ జాతరను నిర్వహించుకునే అవకాశం కల్పిస్తున్నందుకు ధన్యవాదాలు.

26న జరిగే భూమి పూజ కార్యక్రమాన్ని బంజారాలు విజయవంతం చేయాలి

అచ్చంపేటలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి అని అన్నారు

బాలు నాయక్, ఎమ్మెల్యే మాట్లాడుతూ

26న సేవలాల్ మహారాజ్ గర్భగుడి శంకుస్థాపనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారన్నారు

బంజారాలు ఎప్పటి నుంచో కాంగ్రెస్ వెంట ఉన్నారు

20 ఎకరాల్లో 200 కోట్లతో సంత్ సేవాలాల్ గుడి నిర్మిస్తున్నాం.

మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బంజారాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం.. అని తెలిపారు

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గిరిజన బిడ్డలు రావాలి. అని

సిద్దిపేట సభ తర్వాత కేటీఆర్, హరీష్ రావు మాట్లాడుతున్న విధానం సరైనది కాదు.

కేటీఆర్, హరీష్ రావుకు చిత్తశుద్ధి ఉంటే క్యాబినెట్ హోదాలో జీతం తీసుకుంటూ ఫామ్‌హౌస్‌లో పడుకున్న కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకురావాలి..

ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసమే ప్రతిపక్షం ఉంటుంది.. గుర్తు చేశారు

ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటున్న కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో పడుకోవడం ఏమిటి..?

కేసీఆర్ చేసిన పాపాలు మాకు శాపంగా మారాయి. అని

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నాడు.

ఈసారి ప్రతిపక్ష హోదా దక్కుతుందా లేదా అన్న భయంలో బీఆర్ఎస్ నాయకులున్నారన్నారు

బీఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా దక్కదు.

మళ్లీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది.. అని జోస్యం చెప్పారు

ముఖ్యమంత్రిగా కేసీఆర్ మాట్లాడిన భాష ఏమిటో అందరికీ తెలుసు. అని

కవితకు పట్టిన గతే హరీష్ రావుకు పడుతుంది.

హరీష్ రావు బీజేపీలోకి పోతున్నాడని కేటీఆరే చెపుతున్నాడు. అని పేర్కొన్నారు

హరీష్ రావును బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, కేటీఆర్ మెడబట్టి గెంటుతారు..

సీఎం సభతో సిద్దిపేటలో హరీష్ రావు పీఠం కదిలింది.. అని అన్నారు

పిచ్చికుక్కల్లా రోడ్లపైన పడి వాగుతున్నారు..

మరోసారి అధికారం ఖాయం.. రేవంత్ రెడ్డి సీఎం కావడం ఖాయం. అని తెలిపారు

మురళీ నాయక్, ఎమ్మెల్యే, మాట్లాడుతూ

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ గుడి మద్దిమడుగులో నిర్మిస్తున్నాం.. పెద్ద ఎత్తున బంజారాలు తరలిరావాలి. అని పిలుపు ఇచ్చారు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

ప్రతి ఒక్కరికీ సంక్షేమ కార్యక్రమాలు అందాలని సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారు. అని తెలిపారు

మహిళలకు పెద్దపీట వేస్తున్నారు..

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారు.. అని తెలిపారు

ఎల్ నినో పైన బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు..

కేసీఆర్ హయాంలో కరోనా వచ్చింది.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కి, బీజేపీకి మేం అంటగట్టలేదు అని పేర్కొన్నారు

ఎల్ నినో పైన ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి.. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టుకోవాలి.

ఎల్ నినో పైన ఐక్యంగా పోరాటం చేయాలి.. ప్రభుత్వానికి సహకరించాలన్నారు

కేసీఆర్ గుండెలు అదిరేలా సిద్దిపేటలో సీఎం సభ జరిగింది..

కేటీఆర్, హరీష్ రావు పిచ్చిపట్టినట్లుగా మాట్లాడుతున్నారు.. అని మండిపడ్డారు

హరీష్ రావు బీజేపీలోకి పోవడం ఖాయం..

వంద సీట్లకు తగ్గకుండా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది. అని అన్నారు

బలరాం నాయక్, ఎంపీ మాట్లాడుతూ

26న జరిగే సత్ సేవాలాల్ గుడి శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

ప్రపంచవ్యాప్తంగా బంజారాలు ఉన్నారన్నారు

బంజారా సోదరులంతా మద్దిమడుగుకు తరలిరావాలి.

ఇందిరా గాంధీ బంజారాలకు రిజర్వేషన్లు కల్పించిందన్నారు

కాంగ్రెస్ పార్టీ బంజారాలను నిలబెట్టింది.. అని

కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలతో బంజారాలను ఆదుకుంది..

బడుగు, బలహీన వర్గాలకు అధికారాన్ని కల్పించింది కాంగ్రెస్ పార్టీ.. అని తెలిపారు

అనేక సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారు..

సీఎం రేవంత్ రెడ్డి కష్టపడి పనిచేస్తున్నారు.. వారికి అండగా ఉంటాం.

వచ్చేసారి మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం.. అని జోస్యం చెప్పారు

మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ & ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



హైదరాబాద్ నవంబర్ 21 జన తెలంగాణ

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి సీతక్క గారి పర్యటన సందర్భంగా నిర్వహించిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ & ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ పాల్గొన్నారు.

చేయూత నూతన పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ

మహేశ్వరం నియోజకవర్గంలోని కాకి ఈశ్వర ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత నూతన పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క గారితో కలిసి లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరు పత్రాలను ప్రభుత్వ విప్ & ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అందజేశారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

అనంతరం

హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హామ్) ఫేజ్-1 కింద ఎ+=ణూ ద్వారా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టనున్న బీటీ రోడ్ల నిర్మాణం, ఆధునీకరణ పనులకు రాష్ట్ర మంత్రి శ్రీమతి సీతక్క గారితో కలిసి ప్రభుత్వ విప్ & ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ గారు శంకుస్థాపన చేశారు.

ప్యాకేజీ నంబర్ 12 కింద రూ.37.13 కోట్ల అంచనా వ్యయంతో 43.38 కిలోమీటర్ల మేర 13 రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

ఈ కార్యక్రమాల్లో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ,ఖూ= రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు పారిజాత రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి ణ=ణూ శ్రీలత జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి , ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సుమ చేతుల మీదుగా దిల్‌సుఖ్‌నగర్‌లో "వరం "రెండవ ఫ్లాగ్‌షిప్ స్టోర్ ప్రారంభం

హైదరాబాద్ నవంబర్ 21 జన తెలంగాణ

ఫైన్ ఫ్యాషన్ జ్యువెలరీలో ఆధునిక లగ్జరీ అనుభూతిని అందిస్తున్న ఎూ=ూవీ హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లో ఎూ=ూవీ తన రెండవ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను నవంబర్ 20, 2026న ఘనంగా ప్రారంభించింది. ప్రముఖ యాంకర్, నటి, నిర్మాత శ్రీమతి సుమ గారు ఉదయం 11:00 గంటలకు ఈ నూతన స్టోర్‌ను ప్రారంభించారు.





ఆధునిక డిజైన్‌తో రూపొందించిన ఈ 1,500 చదరపు అడుగుల స్టోర్‌లో ఫ్యాషన్ జ్యువెలరీకి సంబంధించిన పూర్తి స్థాయి కలెక్షన్ అందుబాటులో ఉంది. ఇయర్ రింగ్స్, నెక్లెస్‌లు, రింగ్స్, బ్రాస్‌లెట్స్, హారాలు, వడ్డాణాలు, ప్రత్యేకంగా రూపొందించిన జ్యువెలరీ సెట్స్‌తో పాటు ఎన్నో ఆకర్షణీయమైన డిజైన్లు కస్టమర్లను ఆకట్టుకోనున్నాయి. కస్టమర్లు తమకు నచ్చిన ఆభరణాలను స్వయంగా చూసి, ధరించి, తమ స్టైల్‌కు అనుగుణంగా ఎంచుకునేలా స్టోర్‌ను ఆధునికంగా తీర్చిదిద్దారు.

ఈ సందర్భంగా ఎూ=ూవీ వ్యవస్థాపకురాలు, జజుూ ప్రియాంక వేములూరి మాట్లాడుతూ..

"ఎూ=ూవీ తొలి స్టోర్ ప్రారంభం మా ప్రయాణంలో ఎంతో ముఖ్యమైన ఘట్టం. మా డిజైన్ ఆలోచనలను కస్టమర్లకు ప్రత్యక్షంగా పరిచయం చేస్తూ, మా ఆభరణాల్లోని నాణ్యత, నైపుణ్యం, విభిన్నమైన డిజైన్లను వారు స్వయంగా అనుభవించే అవకాశాన్ని ఈ స్టోర్ కల్పిస్తుంది. సంప్రదాయ జ్యువెలరీ కౌంటర్‌లా కాకుండా, ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత అభిరుచికి అనుగుణంగా ఆభరణాలను ఎంచుకునే ప్రత్యేకమైన ప్రదేశంగా ఈ స్టోర్ ఉండాలని మేము కోరుకున్నాం" అని తెలిపారు.

ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్

ఎూ=ూవీ స్టోర్‌లో ప్రతి రూ.5,000 విలువైన కొనుగోలుపై ఒక ఉచిత బంగారు నాణెం అందిస్తున్నారు.

ఫోటోగ్రాఫర్లు చరిత్రను చూపించేవాళ్లు..

ఒక్క ఫోటోతో చరిత్రను శాశ్వతం చేస్తారు

హైదరాబాద్, నవంబర్ 21 జన తెలంగాణ

ఫోటోగ్రాఫర్లు చరిత్రను చూపించేవాళ్లు.. ఒక్క ఫోటోతో చరిత్రను శాశ్వతం చేస్తారని తెలంగాణ శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఒక వార్తను వందల పదాలతో వివరించవచ్చు.. గంటల తరబడి కూడా చర్చించవచ్చు.. కానీ... ఒక్క ఫోటో క్షణాల్లోనే వేల భావాలను ప్రజల హృదయాల్లోకి తీసుకెళ్లగలదు అని చెప్పారు. హైదరాబాద్ బషీర్ బాగ్ లోని ప్రెస్ క్లబ్ లో శనివారం రోజు నిర్వహించిన స్టేట్ బెస్ట్ ఫోటో జర్నలిస్ట్స్ అవార్డ్స్ ఫంక్షన్ కు స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు హాజరయ్యారు.

తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగాధర్ గారి అధ్యక్షతన స్టేట్ బెస్ట్ ఫోటో జర్నలిస్ట్స్ అవార్డ్స్ ఫంక్షన్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ గారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ఫోటో జర్నలిస్టుల సంక్షేమం కోసం, హక్కుల కోసం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఒక ఫోటో వెయ్యి పదాలతో సమానం అన్నారు. ఒక చారిత్రక ఫోటో కొన్ని తరాల ఆలోచనలను మార్చగలదని తెలిపారు. జర్నలిజంలో వార్తకు ఎంత ప్రాధాన్యత ఉందో.. ఆ వార్తకు సంబంధించిన ఫోటోకు కూడా అంతే ప్రాధాన్యత ఉందన్నారు. కొన్ని సందర్భాల్లో వార్త కంటే ఫోటోనే ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తుందని చెప్పారు. చదివిన వార్తను కొన్నిసార్లు మరిచిపోవచ్చు గానీ... మనసును కదిలించిన ఫోటో మాత్రం జీవితాంతం గుర్తుండిపోతుందన్నారు. ఫోటో అంటే ఒక చరిత్ర అని తెలిపారు. ఫోటో జర్నలిస్టులు లేకపోతే చరిత్రకు ఆధారం ఉండదన్నారు.

స్వాతంత్ర పోరాటం నుంచి ప్రజాస్వామ్య ఉద్యమాల వరకు, ప్రకృతి వైపరీత్యాల నుంచి యుద్ధాల వరకు, పేదరికం నుంచి సామాజిక వివక్ష వరకు.. ప్రపంచ చరిత్రలో ఎన్నో కీలక ఘట్టాలను కళ్ల ముందు నిలిపింది ఫోటో జర్నలిజమే అని గుర్తు చేశారు. ఒక ఫోటో ప్రభుత్వాన్ని ఆలోచింపజేయవచ్చు.. ఒక ఫోటో అధికార వ్యవస్థను ప్రశ్నించవచ్చు... ఒక ఫోటో ప్రజా ఉద్యమానికి ప్రేరణ కావొచ్చు.. ఒక ఫోటో సమాజంలో మార్పుకు నాంది కూడా కావొచ్చు అని చెప్పారు. ఫోటో జర్నలిస్టులు లేకపోతే చరిత్రకు ఆధారం ఉండదన్నారు. వరద వచ్చినా, లాఠీ ఛార్జ్ జరిగినా, అగ్ని ప్రమాదం జరిగినా.. అందరూ పరుగెడుతుంటే... ఫోటో జర్నలిస్టులు మాత్రం ముందుకే పరుగెడతారని, ప్రాణాలకు తెగించి ఆ క్షణాన్ని బంధిస్తారని వివరించారు. కొన్ని సందర్భాల్లో ఫోటో జర్నలిస్టులకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ కూడా ఉండదని, నిజాన్ని చూపించాలనే ధైర్యం మాత్రమే ఫోటో జర్నలిస్టులకు ఉంటుందన్నారు. ఫోటో జర్నలిస్ట్ అంటే ఒక యోధుడు అన్నారు.



ఈ రోజుల్లో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, డిజిటల్ కెమెరాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి టెక్నాలజీ ఫోటో జర్నలిజంలో అనేక మార్పులు తీసుకొచ్చాయన్నారు. ఒకప్పుడు ఫోటో తీసి, ఫిల్మ్ డెవలప్ చేసి, పత్రిక కార్యాలయానికి చేరవేయడానికి గంటల సమయం పట్టేది గానీ.. ఇప్పుడు క్షణాల్లో ప్రపంచవ్యాప్తంగా ఫోటోను పంపిస్తున్నామన్నారు. అదే సమయంలో ఒక పెద్ద సవాలు కూడా ఉందన్నారు. మార్ఫింగ్, ఫేక్ ఫోటోలు, ఏఐ సృష్టించిన విజువల్స్, తప్పుడు సమాచారంతో కూడిన ఫోటోలు సమాజాన్ని తప్పుదారి పట్టించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే.. ఫోటో జర్నలిస్టులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, కొత్త నైపుణ్యాలను (స్కిల్స్) నేర్చుకోవాలని సూచించారు. అవార్డు తీసుకుంటున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సాంకేతిక పరిణామాలు ఎన్ని ఉన్నా ఫోటో జర్నలిస్టులు తమ వృత్తిని మర్చిపోవద్దన్నారు. ఐక్యతతోనే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. ఫోటో జర్నలిస్టులు ఎప్పటికప్పుడు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. టీయూడబ్ల్యూజే ప్రెసిడెంట్ ఖాజా విరాహత్ అలీ మాట్లాడుతూ.. కెమెరా ఒక యంత్రం కాదు.. చరిత్రకు ఒక సైనికుడు అని అన్నారు. సొసైటీలో ఫోటో జర్నలిజం వృత్తి సంఘర్షణతో కూడినదని అన్నారు. విధి నిర్వహణలోనూ, జీవితంలోనూ ఫోటో జర్నలిస్టులకు ఎన్నో కష్టాలు ఉంటాయని గుర్తు చేశారు. చాలీచాలని జీతాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. సంక్షేమ పథకాలు కూడా ఫోటో జర్నలిస్టులకు అంతంత మాత్రంగానే అందుతున్నాయని తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ (ఖ్రాజూూ) నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉత్తమ వార్త ఫోటోగ్రఫీ పోటీలు –



2026 – విజేతలు

తెలంగాణ రాష్ట్రంలోని ఫోటో జర్నలిస్టుల నైపుణ్యాన్ని పెంచడంతోపాటు వారిని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయి ఉత్తమ వార్త ఫోటోగ్రఫీ పోటీలు తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం (టి.ఎస్.పి.జె.ఏ) నిర్వహిస్తోంది.

ప్రథమ బహుమతి అందుకున్న రూ.10,000/– కే. దుర్గారావు (డెక్కన్ క్రానికల్, హైదరాబాద్)

ద్వితీయ బహుమతి అందుకున్న రూ.7000/– కె. భజరంగ ప్రసాద్ – సాక్షి (నల్గొండ)

తృతీయ బహుమతి అందుకున్న రూ.5000/– పొన్న శ్రీనివాస్ – ఈనాడు (సంగారెడ్డి)

10 కన్సోలేషన్ బహుమతులు అందుకున్న ఫోటో జర్నలిస్టులు డి. సుమన్ రెడ్డి (టైమ్స్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్), ఆవుల శ్రీనివాస్ (ఈనాడు, హైదరాబాద్), కె. రమేష్ (మన తెలంగాణ, వరంగల్), పిట్టల శ్రీధర్ (ప్రజాపక్షం, కరీంనగర్), కుంట్ల శ్రీనివాస్ (ఫ్రీలాన్స్, హైదరాబాద్), ఎం. నాగేశ్వర్ రావు (ఆంధ్రజ్యోతి, హైదరాబాద్), జె. నవీన్ (వెలుగు, హైదరాబాద్), ఆర్. రాఘవేందర్ (ఈనాడు, హైదరాబాద్), ఎం. గోపి కృష్ణ (నమస్తే తెలంగాణ, హైదరాబాద్), జి. శ్రావణ్ కుమార్ (నమస్తే తెలంగాణ, హైదరాబాద్) లు విజేతలుగా ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ టీయూడబ్ల్యూజే స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రాములు తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగాధర్ వైస్ ప్రెసిడెంట్ కిషోర్ సింగ్ ఠాగూర్ రామ్మూర్తి జనరల్ సెక్రటరీ కేవెన్ హరి జాయింట్ సెక్రటరీ గాంధీ ట్రెజరర్ అనిల్ కుమార్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నక్కా శ్రీనివాస్ ఎంఏ సర్వర్ ఎండీ అలీముద్దీన్, వసంత్ కుమార్ హరికృష్ణ మోహన చారి శివ కుమార్ మహేష్ కుమార్ నగర గోపాల్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారిపై సమరశంఖం..!

'నషా ముక్త్ భారత్ యాత్ర'కు విక్టరీ వెంకటేష్ మద్దతు!

హైదరాబాద్ వాక్‌లో పాల్గొనాలని వెంకటేష్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆహ్వానం.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో కలిసి యాత్ర టీ-షర్టులను ఆవిష్కరించిన విక్టరీ వెంకటేష్..!

హైదరాబాద్ నవంబర్ 21 జన తెలంగాణ

యువత బంగారు భవిష్యత్తును చిదిమేస్తున్న మత్తుపదార్థాల మహమ్మారిని తరిమికొట్టేందుకు సినీ, రాజకీయ రంగాలు ఏకమవుతున్నాయి. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 25, 26, 27 తేదీల్లో హైదరాబాద్ మహానగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'నషా ముక్త్ భారత్ యాత్ర' (హైదరాబాద్ వాక్)కు ప్రముఖ సినీ నటుడు విక్టరీ వెంకటేష్ తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

ఈ మహా ప్రజా ఉద్యమంలో భాగస్వాములు కావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆయనను ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇద్దరూ కలిసి యాత్రకు సంబంధించిన ప్రత్యేక టీ-షర్టులను ఆవిష్కరించారు.

?ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. సమాజాన్ని, ముఖ్యంగా యువత జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ రక్కసిని అంతమొందించడం మనందరి సామాజిక బాధ్యతని అన్నారు. ఆరోగ్యకరమైన, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం జరిగే ఇలాంటి గొప్ప కార్యక్రమాలకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

?ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "నషా ముక్త్ యువా ఫర్ వికసిత్ భారత్" పిలుపు మేరకు, 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశాన్ని నిర్మించాలన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృఢ సంకల్పంతో ఈ యాత్రను చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భావితరాల భద్రత కోసం నిర్వహిస్తున్న ఈ మహా యజ్ఞంలో యువత, తల్లిదండ్రులు, నగర ప్రజలు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 22, 2026

మాదకద్రవ్యాల బారి నుంచి దేశ యువతను కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యత:

ఎన్. రాంచందర్ రావు
భావితరాల భవిష్యత్తును పరిరక్షించడమే ప్రధాని మోదీ 'నషా ముక్త్ భారత్'
సంకల్పం: తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు

హైదరాబాద్ । నవంబర్ 21, జన తెలంగాణ
మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి దేశ యువతను, భావితరాలను కాపాడుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. డ్రగ్స్‌పై పోరాటంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్‌లోని సత్యసాయి నిగమాగమంలో నిర్వహించిన 'నషా ముక్త్ భారత్' సదస్సులో పాల్గొని ప్రసంగించిన రాంచందర్ రావు దేశంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల ముప్పుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యువతను మాదకద్రవ్యాలకు బానిసలుగా మార్చడం ద్వారా భారతదేశాన్ని బలహీనపరిచేందుకు ఉద్దేశపూర్వకంగా కుట్రలు జరుగుతున్నాయని హెచ్చరించారు.

దేశ యువతను నిర్వీర్యం చేసి, దేశ భవిష్యత్తును దెబ్బతీయాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం మాదకద్రవ్యాలకు అలవాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా దేశ సరిహద్దుల్లోని కొన్ని రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలను సులభంగా అందుబాటులోకి తీసుకురావడం వల్ల ఎంతోమంది యువకులు డ్రగ్స్‌కు బానిసలుగా మారి, తమ జీవితాలను, ఉజ్వల భవిష్యత్తును కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ముప్పు నుంచి దేశ యువతను రక్షించి, భావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించడంతోపాటు దేశాన్ని సురక్షితంగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'నషా ముక్త్ భారత్' పిలుపునిచ్చారని తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన ప్రతి కార్యక్రమం వెనుక 'నేషన్ ఫస్ట్' (దేశమే ప్రథమం) అనే సంకల్పం ఉందని స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఆయన ప్రతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా అమలవుతున్న వివిధ కార్యక్రమాల ప్రభావాన్ని వివరిస్తూ, ప్రధాని మోదీ గారు ఇచ్చిన 'స్వచ్ఛ భారత్' పిలుపుతో దేశంలో పరిశుభ్రత విషయంలో గణనీయమైన మార్పులు వచ్చాయని తెలిపారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా 'స్వస్థ భారత్' లక్ష్యంతో ప్రజల్లో ఆరోగ్యం పట్ల శ్రద్ధ, అవగాహన మరింత పెరిగాయని వివరించారు.

అలాగే 'ఖేలో ఇండియా' వంటి కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా యువత క్రీడలు, వివిధ పోటీల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. ఒలింపిక్స్‌తోపాటు అంతర్జాతీయ క్రీడా పోటీల్లో భారత క్రీడాకారులు పతకాలు సాధిస్తూ దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు.

ప్రపంచంలోనే అత్యధిక యువజనాభా కలిగిన దేశం భారతదేశమని, దేశ జనాభాలో యువత గణనీయమైన శాతంలో ఉన్నారని శ్రీ రాంచందర్ రావు గారు తెలిపారు. ఈ యువశక్తే దేశానికి గొప్ప బలమని, భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు.

ఇంతటి యువశక్తిని మాదకద్రవ్యాల బారి నుంచి కాపాడుకోవడం కేవలం ఒక రాజకీయ పార్టీ లేదా ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని స్పష్టం చేశారు. రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, మేధావులు, విద్యావేత్తలు, సమాజంలోని ప్రతి బాధ్యతాయుతమైన పౌరుడు ఈ మహత్తర లక్ష్యంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

"భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నా, ప్రపంచ స్థాయిలో తన సంపూర్ణ సామర్థ్యాన్ని చాటుకోవాలన్నా ముందుగా మన యువతను కాపాడుకోవాలి. మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది" అని స్పష్టం చేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 'నేషన్ ఫస్ట్' సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు 'నషా ముక్త్ భారత్' ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని రాంచందర్ రావు కోరారు.

'నషా ముక్త్ భారత్ -- నషా ముక్త్ యువ' అనే నినాదంతో దేశ యువతను మాదకద్రవ్యాల బారి నుంచి రక్షించి, భావితరాల భవిష్యత్తును పరిరక్షిస్తూ, మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సంకల్పబద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, నాణ్యమైన పరికరాల తయారీకి పరిశ్రమలు ప్రాధాన్యత ఇవ్వాలి

విద్యుత్ పంపిణీ వ్యవస్థలో పనితీరు, విశ్వసనీయత, అనుసంధాన సామర్థ్యం, వ్యయ సామర్థ్యం కీలకం:
ు+ూాణజూ సీఎండీ, ు+=జుణజూ వైస్ చైర్మన్ & ఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్



హైదరాబాద్, నవంబర్ 21: జన తెలంగాణ

భారతదేశ విద్యుత్ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, నాణ్యమైన విద్యుత్ పరికరాల తయారీ, పరిశ్రమల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక జూజుజ=ూహీూ 2027 రోడ్‌షో శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది.

ఇండియన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (×జుజుహీూ) ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నోవోటెల్, హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (ఎ×జజ)లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ు+ూాణజూ) చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, ు+=జుణజూ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, ×ూూ తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ు+చ్రీూణజూ) సీఎండీ శ్రీ వరుణ్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జితేష్ వి. పాటిల్, ×ూూ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత కీలకమని పేర్కొన్నారు.

భారత విద్యుత్ రంగం -- ప్రపంచానికి ఆదర్శం

భారతదేశంలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతున్నప్పటికీ, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడం గర్వకారణమని సీఎండీ పేర్కొన్నారు. ప్రపంచంలోని పలు దేశాలు గ్రిడ్ స్థిరత్వం, విద్యుత్ అంతరాయాల సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో, అత్యధిక జనాభా కలిగిన భారతదేశం భారీ విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తోందని తెలిపారు.

ఈ విజయానికి విద్యుత్ పరికరాల తయారీ సంస్థలు, సాంకేతిక నిపుణులు, ఇంజినీరింగ్ రంగం అందిస్తున్న సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. భారతీయ తయారీ సంస్థలు తమ సాంకేతిక సామర్థ్యాన్ని మరింత అభివృద్ధి చేసుకుని అంతర్జాతీయ మార్కెట్లలోనూ పోటీపడాలని ఆకాంక్షించారు

తెలంగాణ విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్ -- అభివృద్ధికి సూచిక

తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక, వాణిజ్య, పట్టణాభివృద్ధి వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని శ్రీ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

ఈ ఏడాది అక్టోబర్ నెలలోనే తెలంగాణ రాష్ట్రంలో 20,018 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైందని వెల్లడించారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

తెలంగాణను దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో విద్యుత్ రంగం ప్రధాన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రానున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో జూజుజ=ూహీూ సంస్థ కూడా భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు.

2047 నాటికి నెట్‌జీరో లక్ష్యం -- గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత

తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా 2047 నాటికి నెట్‌జీరో లక్ష్యాన్ని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.

సౌర, పవన విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచడంతో పాటు, గ్రిడ్ స్థిరత్వం కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

భవిష్యత్తులో డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రిక్ మొబిలిటీ, పారిశ్రామిక విస్తరణ వంటి రంగాల వల్ల విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతుందని వివరించారు. ఈ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ నిల్వ వ్యవస్థలు (దీఘ్‌వతీఎ జుఅవతీస్త్రఎ ఈశీఝీస్త్రవ ూఎర్‌వఎం -- దీజుూూ), స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీ, ఆధునిక విద్యుత్ పరికరాల అభివృద్ధికి తయారీ సంస్థలు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

బ్యాటరీ సాంకేతికతలో నూతన ఆవిష్కరణలకు అవకాశం

సౌర విద్యుత్ భారతదేశంలో ఇంధన రంగానికి కొత్త దిశను చూపించిందని, ఇప్పుడు బ్యాటరీ సాంకేతికతలోనూ మరో విప్లవాత్మక మార్పు వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న లిథియం ఆధారిత ూఖీూ బ్యాటరీలతో పాటు, భవిష్యత్తులో సోడియం, జింక్ ఆధారిత బ్యాటరీ సాంకేతికతలకు మంచి అవకాశాలు ఉన్నాయని వివరించారు.

భారతదేశంలో లభించే ఖనిజ వనరులకు అనుగుణంగా స్వదేశీ బ్యాటరీ సాంకేతికతలను అభివృద్ధి చేయడంపై పరిశోధనలు చేపట్టాలని తయారీ సంస్థలకు సూచించారు. అలాగే పెరోవ్‌స్కైట్, సిలికాన్ టాండమ్ సోలార్ సెల్స్ వంటి ఆధునిక సాంకేతికతలు సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచగలవని తెలిపారు.

ణ×ూజూవీల కొనుగోళ్లలో ూ=×జజు -- నాలుగు ముఖ్యమైన ప్రమాణాలు

విద్యుత్ పంపిణీ సంస్థలు (ణ×ూజూవీలు) పరికరాల కొనుగోలులో ధరతో పాటు నాలుగు ముఖ్యమైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయని సీఎండీ వివరించారు.

ూ -- ూవతీటశీతీఝఅఎవ (పనితీరు): పరికరాలు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా సమర్థవంతంగా పనిచేయాలి.

= -- =వశ్రీఱుఎఱశ్రీఱ్ఎ (విశ్వసనీయత): వారంటీ కాలంతో పాటు దీర్ఘకాలం వరకు నాణ్యత, విశ్వసనీయతను కొనసాగించాలి.

× -- ×ఱ్వతీశీజూవఝీఎఱశ్రీఱ్ఎ (అనుసంధాన సామర్థ్యం): కొత్త పరికరాలు ప్రస్తుతం ఉన్న విద్యుత్ నెట్‌వర్క్‌తో సులభంగా అనుసంధానమయ్యేలా ఉండాలి.

జ -- జశీర్ జుటటవష్ఱఙవఅవం (వ్యయ సామర్థ్యం): నాణ్యతతో పాటు కొనుగోలు, నిర్వహణ వ్యయాలు కూడా అందుబాటులో ఉండాలి.

ఈ నాలుగు అంశాలు విద్యుత్ పరికరాల కొనుగోలు ప్రక్రియలో అత్యంత కీలకమని తెలిపారు. నాణ్యతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని, కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు.

ణ×ూజూవీలకే కాకుండా విస్తృత మార్కెట్ అవకాశాలపై దృష్టి పెట్టాలి

విద్యుత్ పరికరాల తయారీ సంస్థలు ప్రభుత్వ, ణ×ూజూవీల కొనుగోళ్లపైనే ఆధారపడకుండా, విస్తృతమైన వినియోగదారుల మార్కెట్‌పై కూడా దృష్టి పెట్టాలని సూచించారు.

భవిష్యత్తులో విద్యుత్ వినియోగంతో పాటు స్వయంగా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రోస్యూమర్ల (ూతీశీంబఎవతీం) సంఖ్య పెరుగుతుందని తెలిపారు. ఇళ్లలో సౌర విద్యుత్ ఉత్పత్తి, బ్యాటరీ నిల్వ వ్యవస్థలు, విద్యుత్ మార్పిడి, స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ వంటి అంశాలు ప్రాధాన్యత సంతరించుకుంటాయని వివరించారు.

గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల్లో క్లబ్‌హౌస్‌లు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ూూలు), వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, వీధి దీపాలు వంటి ఉమ్మడి విద్యుత్ అవసరాలను సౌర విద్యుత్, బ్యాటరీ నిల్వ వ్యవస్థల ద్వారా సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు.

తయారీ సంస్థలు తమ ఉత్పత్తుల ప్రయోజనాలను నేరుగా వినియోగదారులకు వివరించి మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

చిన్న పరికరాల్లోనూ ఆవిష్కరణలు -- విద్యుత్ వ్యవస్థ విశ్వసనీయతకు కీలకం

విద్యుత్ రంగంలో ఆవిష్కరణలు అంటే భారీ పరికరాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాదని, చిన్న చిన్న పరికరాల్లో తీసుకొచ్చే మార్పులు కూడా విద్యుత్ సరఫరా నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు.

విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఓవర్‌హెడ్ లైన్లతో పాటు అండర్‌గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

అలాగే హెచ్‌జీ ఫ్యూజులు, సర్క్యూట్ బ్రేకర్లు, ఏబీ స్విచ్‌లు వంటి చిన్న విద్యుత్ పరికరాల్లోనూ ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టడం ద్వారా ప్రమాదాలను తగ్గించి, నెట్‌వర్క్ విశ్వసనీయతను పెంచవచ్చని వివరించారు.

ఈ దిశగా తయారీ సంస్థలు పరిశోధనలు, నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

హైదరాబాద్‌లో ఎలక్ట్రికల్ మ్యూజియం ఏర్పాటుకు ప్రతిపాదన

హైదరాబాద్‌లోని పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆధునిక విద్యుత్ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతిబింబించేలా ఒక ప్రత్యేక ఎలక్ట్రికల్ మ్యూజియం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని జితేష్ వి. పాటిల్ ప్రతిపాదించారు.

వివిధ తయారీ సంస్థలు తమ ఆధునిక విద్యుత్ పరికరాల నమూనాలను ఈ మ్యూజియానికి అందించాలని కోరారు. దీంతో విద్యార్థులు, యువ ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులు, నూతన ఆవిష్కరణలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

జూజుజ=ూహీూ సంస్థతో నాన్-ఫైనాన్షియల్ అవగాహన ఒప్పందం (మీఖ) కుదుర్చుకుని హైదరాబాద్‌లో ఒక ప్రత్యేక ఎలక్ట్రికల్ మ్యూజియం ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

భారతీయ యువతకు స్ఫూర్తి -- ఆవిష్కరణలతో ప్రపంచ స్థాయికి ఎదగాలి

తన వ్యక్తిగత విద్యా, వృత్తి ప్రయాణాన్ని ప్రస్తావిస్తూ, వ్యవసాయ నేపథ్యం నుంచి వచ్చిన కుటుంబంలో జన్మించి, గణిత ఒలింపియాడ్, జీజుజు ద్వారా ××లో ప్రవేశం పొంది మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయిల్ ఫీల్డ్ రంగంలో పనిచేసి, సివిల్ సర్వీసెస్‌లోకి వచ్చిన తన ప్రయాణాన్ని వివరించారు.

క్షేత్రస్థాయిలో విద్యుత్ వ్యవస్థను నడిపించడంలో ×ు× విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, లైన్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వారికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

డాక్టర్ హోమీ జె. భాభా దేశానికి తిరిగి వచ్చి అణు పరిశోధనలకు పునాదులు వేసిన విధానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వ్యక్తిగత విజయంతో పాటు దేశ అభివృద్ధికి, భవిష్యత్ తరాల పురోగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

ఒక చిన్న తయారీ సంస్థ కూడా నాణ్యత, ఆవిష్కరణలు, పట్టుదలతో ప్రపంచ స్థాయి సంస్థగా ఎదగగలదని, మారుమూల గ్రామాల నుంచి వచ్చిన యువత కూడా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగలరని తెలిపారు.

తెలంగాణలో విద్యుత్ రంగ అభివృద్ధికి పరిశ్రమల సహకారం కీలకం

జూజుజ=ూహీూ 2027 భారతదేశ విద్యుత్ రంగ సాంకేతిక సామర్థ్యాన్ని, తయారీ రంగంలో సాధిస్తున్న ప్రగతిని, నూతన ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పే అంతర్జాతీయ వేదికగా నిలుస్తుందని జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ రోడ్‌షో ద్వారా విద్యుత్ పంపిణీ సంస్థలు, తయారీ సంస్థలు, సాంకేతిక నిపుణుల మధ్య సమన్వయం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణ విద్యుత్ రంగ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన పరికరాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, స్వదేశీ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ు+ూాణజూ తరఫున పరిశ్రమలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సహాయ పథకం కింద లబ్ధిదారుల ఎంపికకు లాటరీ నిర్వహణ

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జితేందర్ రెడ్డి.



హైదరాబాద్ నవంబర్ 21 జన తెలంగాణ

తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి అమలు చేస్తున్న ఆర్థిక సహాయ పథకం కింద చిరు వ్యాపారాల ఏర్పాటుకు, ఈ-స్కూటర్ల పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమ్ సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో లాటరీ ప్రక్రియ ద్వారా నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, దరఖాస్తుల పరిశీలనలో నిష్పక్షపాతంగా వ్యవహరించి, అర్హతలను ప్రామాణికంగా తీసుకొని లాటరీ ప్రక్రియ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసిన అధికారులను అభినందించారు. ఇలాంటి లక్ష్యిత సంక్షేమ, ఆర్థిక సహాయ పథకాలపై అర్హులైన వర్గాలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో ప్రచారం, అవగాహన కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు.

జిల్లాలో చిరు వ్యాపారాల ఏర్పాటుకు సంబంధించి మొత్తం 390 దరఖాస్తులు అందగా, అట్టి దరఖాస్తుల పరిశీలన అనంతరం 150 మంది అర్హులుగా గుర్తించారు. వీరిలో నిర్దేశించిన 30 మంది లక్ష్యానికి అనుగుణంగా బహిరంగ లాటరీ ద్వారా 30 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. అదేవిధంగా ఈ-స్కూటర్ల పంపిణీకి నిర్దేశించిన 60 మంది లక్ష్యానికి గాను 44 మంది లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు.

కమిటీ కన్వీనర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్, సభ్యులు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అశన్న, లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మహేష్ కుమార్, పాస్టర్లు కుమార్, ఆనంద్ సమక్షంలో ఈ ఎంపిక ప్రక్రియ పాల్గొన్నారు.

నవంబర్ 9 నుంచి 4 వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన జీహెచ్ఎంసీ



హైదరాబాద్ నవంబర్ 21 జన తెలంగాణ

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) 09.11.2026 నుండి 05.12.2026 వరకు అన్ని 30 సర్కిళ్లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమం ప్రగతి 50 నగరాల ఫ్రేమ్‌వర్క్ యొక్క కీలక పనితీరు సూచికల (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ఆధారంగా రూపొందించబడింది. ప్రతి వారానికి ఒక అంశం ఉంటుంది, ప్రతి పనిదినానికి ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక చేయబడింది.

రెండవ వారంలోని 12వ రోజు కార్యాచరణ (21.11.2026): గుర్తించిన బయోలాజికల్ వాటర్ గ్రూపుల (దీఔ+) తనిఖీ; నాలుగు-మార్గాల విభజనపై అవగాహన; ఆన్-సైట్ ప్రాసెసింగ్ యొక్క సాధ్యత; జీహెచ్ఎంసీలోని అన్ని 30 సర్కిళ్లలో సీపీసీబీ (జూజదీ) పోర్టల్ అప్‌డేషన్ చేపట్టబడింది. తనిఖీ చేయబడిన బయోలాజికల్ వాటర్ గ్రూపులు (సంఖ్య): 48; ప్రాసెసింగ్ నిబంధనలకు అనుగుణంగా ఉన్నట్లు గుర్తించబడిన బయోలాజికల్ వాటర్ గ్రూపులు (సంఖ్య): 21; క్షేత్రస్థాయి ప్రాసెసింగ్‌పై సలహా ఇచ్చిన దీఔ+లు (నం. 42) మరియు జూజదీ పోర్టల్‌లో వివరాలను నవీకరించిన దీఔ+లు (నం. 19).

'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' నమోదు కేంద్రాన్ని తనిఖీ చేసిన జీహెచ్ఎంసీ కమిషనర్



హైదరాబాద్, నవంబర్ 21, జన తెలంగాణ

జీహెచ్ఎంసీ (+ఎవీజ) కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఖైరతాబాద్‌లోని వార్డు నంబర్ 219లో జరుగుతున్న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' నమోదు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు.

క్షేత్రస్థాయి తనిఖీలో భాగంగా, కమిషనర్ అధికారులతో మాట్లాడి, అర్హులైన కుటుంబాలను ఈ పథకంలో నమోదు చేయడానికి చేసిన ఏర్పాట్లను సమీక్షించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నమోదు చేసుకునే అవకాశం కల్పించి, ప్రభుత్వ పథకం ద్వారా అందాల్సిన ప్రయోజనాలను పొందేలా చూడాలని ఆయన నొక్కి చెప్పారు.నమోదు ప్రక్రియను మరింత క్రమబద్ధీకరించాలని, దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. అలాగే, ఈ పథకం గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన కుటుంబాలు నమోదు ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.ఎటువంటి ఆటంకాలు లేకుండా నమోదు ప్రక్రియ సాగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిర్ణీత గడువులోగా నమోదును పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, దరఖాస్తుదారులకు ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.ఈ పథకం యొక్క ప్రయోజనాలు అర్హులైన కుటుంబాలన్నింటికీ అందేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని కమిషనర్ పునరుద్ఘాటించారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 22, 2026

ఎ+స్తాణజూ పరిధిలోని 21 ఆపరేషన్ సర్కిళ్ల పనితీరుపై సీఎండీ విస్తృత సమీక్ష

రానున్న వేసవి సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ

రెవెన్యూ వసూళ్లు, నెట్‌వర్క్ మ్యాపింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత

పెండింగ్ పనుల సత్వర పూర్తికి గడువులు విధింపు..

వినియోగదారుల సేవల్లో జాప్యాన్ని సహించేది లేదు: సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐపిఎస్



హైదరాబాద్, నవంబర్ 21జన తెలంగాణ

ఎ+స్తాణజూ పరిధిలోని 21 ఆపరేషన్ సర్కిళ్ల పనితీరు, విద్యుత్ బిల్లుల వసూళ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్ పటిష్టత, వినియోగదారుల సేవలు, గత సమీక్షల్లో ఇచ్చిన ఆదేశాల అమలుపై సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ శనివారం కార్పొరేట్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విస్తృత సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ఐటీ & మాస్టర్ ప్లాన్) వట్టికొండ శివాజీ, డైరెక్టర్ (ఆపరేషన్స్, ఎ&వీ&వీ, స్తాజ & =ూాజ, ఎనర్జీ ఆడిట్ & ణ్తాజు) డాక్టర్ ఎన్. నరసింహులు, డైరెక్టర్ (కమర్షియల్) చిలుకమారి చక్రపాణి, డైరెక్టర్ (ఫైనాన్స్, రెవెన్యూ, ఎ=ణ, ×=, లీగల్, మెడికల్ & అసెస్‌మెంట్స్) పి. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. చీఫ్ ఇంజినీర్లు, సీజీఎంలు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, జనరల్ మేనేజర్లు, డివిజనల్, సబ్‌డివిజనల్ స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

వేసవి, వర్షాకాలానికి ముందస్తు సన్నద్ధత

ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, రానున్న వేసవి, తదుపరి వర్షాకాలంలో పెరగనున్న విద్యుత్ డిమాండ్, భారీ వర్షాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహణ, మౌలిక సదుపాయాల పనులను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. వేసవిలో, అనంతరం వర్షాకాలంలో పనుల నిర్వహణ మరింత సవాలుగా మారే అవకాశం ఉన్నందున జనవరి నెలాఖరులోగా కీలక పనులన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

కొత్త సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో స్థానికంగా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (దీఱూూా) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎండీ సూచించారు. పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి, విద్యుత్ లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన బ్యాటరీ నిల్వ సామర్థ్యం, సాంకేతిక సాధ్యాసాధ్యాలు, అంచనా వ్యయం, అనుమతులు, పెట్టుబడుల వివరాలతో కూడిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను డిసెంబర్ 2026 నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు.

బిల్లుల వసూళ్ల పెంపునకు ప్రత్యేక కార్యాచరణ

వరుసగా విద్యుత్ బిల్లులు చెల్లించని వినియోగదారులను సిబ్బంది నేరుగా సంప్రదించి, వారి సర్వీసులను తనిఖీ చేయాలని సీఎండీ ఆదేశించారు. బిల్లులు చెల్లించకపోవడానికి గల కారణాలను తెలుసుకుని, పెండింగ్ బకాయిల వివరాలను వారికి వివరించి, విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించేలా అవగాహన కల్పించాలని సూచించారు. వినియోగదారుల సహకారంతో బకాయిల వసూళ్లను పెంచేందుకు కృషి చేయాలని, ఈ ప్రక్రియలో భాగంగా ఇతర పెండింగ్ సమస్యలను కూడా గుర్తించి పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

క్షేత్రస్థాయి పర్యటనలు -- పనితీరుపై ప్రత్యక్ష సమీక్ష: సౌత్, సెంట్రల్, రాజేంద్రనగర్ సర్కిళ్ల పరిధిలోని అన్ని సబ్‌డివిజన్లలో వచ్చే వారం నుంచి సీఎండీ జితేష్ వి. పాటిల్ ప్రతిరోజూ ఉదయం క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ బిల్లుల వసూళు , విద్యుత్ నష్టాలు, పెండింగ్ పనులు, సర్వీస్ మ్యాపింగ్, విద్యుత్ సరఫరా సమస్యలు, సిబ్బంది పనితీరును నేరుగా సమీక్షించనున్నారు. పనితీరు ఆధారంగా సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేయడంతో పాటు, విధుల్లో నిర్లక్ష్యం వహించే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోనున్నారు.

సర్వీస్--ణు= మ్యాపింగ్, +×ూా నెట్‌వర్క్ విశ్లేషణ

విద్యుత్ పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకత, కచ్చితమైన డేటా నిర్వహణ కోసం ప్రతి విద్యుత్ సర్వీసును సంబంధిత డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (ణు=), ప్రతి ణు=ను సంబంధిత ఫీడర్‌తో అనుసంధానించే మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎండీ ఆదేశించారు.

స్తాూాలో నమోదైన వివరాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులు సరిపోలేలా చూడాలని, ణు=ల మార్పులు, స్ట్రక్చర్ కోడ్ వ్యత్యాసాలు, ఇతర సాంకేతిక లోపాలను గుర్తించి సరిదిద్దాలని సూచించారు. మ్యాపింగ్‌లో నిర్లక్ష్యం లేదా తప్పులు గుర్తించిన సందర్భాల్లో బాధ్యత నిర్ణయిస్తామని స్పష్టం చేశారు.ఫీడర్--ణు= మ్యాపింగ్‌కు డిసెంబర్ నెలాఖరు గడువు

విద్యుత్ పంపిణీ వ్యవస్థలో కచ్చితమైన ఎనర్జీ అకౌంటింగ్, నెట్‌వర్క్ నిర్వహణ కోసం ఫీడర్--ణు= మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎండీ ఆదేశించారు. ప్రతి ణు=ను సంబంధిత ఫీడర్‌తో అనుసంధానించే మ్యాపింగ్ పనులను డిసెంబర్ నెలాఖరులోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు.

ప్రాజెక్టుల పురోగతి, కాంట్రాక్టర్లపై జవాబుదారీతనం

పెండింగ్ సబ్‌స్టేషన్ పనులు, మాస్టర్ ప్లాన్ పనులు, ఎ&ణ బడ్జెట్ పనులు, టెండర్లు, వర్క్ ఆర్డర్ల జారీ, వివిధ రకాల మెటీరియల్ కొనుగోళ్లపై సీఎండీ సమగ్రంగా సమీక్షించారు.

టెండర్ ప్రక్రియ పూర్తవడం మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో పనులు వాస్తవంగా ప్రారంభమై వేగంగా కొనసాగాలని సీఎండీ స్పష్టం చేశారు.

పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని, నిరంతరం జాప్యం చేసే కాంట్రాక్టర్లపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న వర్క్ ఆర్డర్లను గుర్తించి, మెటీరియల్ లభ్యత, సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తూ మార్చి 2027 నాటికి పూర్తిచేసేలా ప్రత్యేక వర్క్ ఆర్డర్ క్లోజర్ ప్రోగ్రామ్ (ఔూా) అమలు చేయాలని సూచించారు.

స్తాజూాణూా విస్తరణ, సబ్‌స్టేషన్ల ఆధునీకరణ

సబ్‌స్టేషన్ల నిర్వహణ ప్రమాణాలను మెరుగుపరిచి, పరిశుభ్రత, భద్రత, ఆధునిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎండీ ఆదేశించారు. సబ్‌స్టేషన్ యార్డుల్లో అవసరమైన మెటల్ స్ప్రెడింగ్, పరికరాల పెయింటింగ్, అనవసర సామగ్రి తొలగింపు, ఇతర అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు.

స్తాజూాణూా రెండో దశలో చేపట్టిన 151 సబ్‌స్టేషన్లలో 121 పూర్తయ్యాయని, మిగిలిన 30 సబ్‌స్టేషన్ల పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్తాజూాణూా అమలు, స్తావీ= అనుసంధానం,ఆటోమేటెడ్ సబ్‌స్టేషన్ల ప్రణాళికపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. స్తాజూాణూా పురోగతి, పూర్తయిన పనులు, పెండింగ్ పనులు, వాటి గడువులను తెలియజేసే ప్రత్యేక డ్యాష్‌బోర్డును వారం రోజుల్లో సిద్ధం చేయాలని తెలిపారు.

ఫ్లైఓవర్ల కింద ఏర్పాటు చేయనున్న ణు=ల విషయంలో ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని సంయుక్త తనిఖీలు నిర్వహించాలని, ట్రాన్స్‌ఫార్మర్లకు తగిన గాలి ప్రసరణ, భద్రత, అగ్నిప్రమాద నివారణ, నిర్వహణ సౌకర్యాలు ఉండేలా ఆధునిక రక్షణ ఏర్పాట్లు రూపొందించాలని సూచించారు.

సోలార్ నెట్ మీటర్లు, వినియోగదారుల సేవలకు ప్రాధాన్యత

రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేసుకున్న వినియోగదారులకు నెట్ మీటర్లను సకాలంలో అమర్చడం ఎ+స్తాణజూ బాధ్యత అని సీఎండీ స్పష్టం చేశారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, అందుబాటులో ఉన్న నెట్ మీటర్లను పూర్తిస్థాయిలో వినియోగించాలని, క్షేత్రస్థాయి అధికారులు ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

కొత్త విద్యుత్ సర్వీసుల దరఖాస్తులను నిర్దేశించిన సర్వీస్ లెవల్ అగ్రిమెంట్ (స్తాూా) గడువులోగా పరిష్కరించాలని, ఎక్స్‌టెన్షన్ అవసరం లేని సర్వీసులను ఎలాంటి జాప్యం లేకుండా మంజూరు చేయాలని సూచించారు. వినియోగదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, అధికారులు స్వయంగా చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు.

బిల్లింగ్ పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణ

×= విధానంలోనే బిల్లింగ్ తప్పనిసరి: ప్రతి విద్యుత్ సర్వీసుకు ×= విధానంలోనే బిల్లింగ్ నిర్వహించాలని సీఎండీ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. నాన్-×= విధానంలో బిల్లింగ్ చేయడాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని, ఈ విషయంలో జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నూతన విద్యుత్ సర్వీసులు, వ్యవసాయ కనెక్షన్ల త్వరితగతిన విడుదల

కొత్త విద్యుత్ సర్వీసుల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా విడుదల చేయాలని సీఎండీ ఆదేశించారు. ఇప్పటికే ణు=లు డ్రా చేసిన వ్యవసాయ విద్యుత్ మోటార్లకు సంబంధించిన కనెక్షన్ల పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, మెటీరియల్ అందుబాటులో ఉన్నప్పటికీ పనులు పెండింగ్‌లో ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు.

ప్రభుత్వ శాఖల విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి

ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలు, ఇరిగేషన్, ఈ-వాటర్ వర్క్స్ తదితర సంస్థల నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలను ప్రత్యేకంగా సమీక్షించాలని సీఎండీ సూచించారు. అకౌంట్స్ అధికారులు సంబంధిత బకాయిల వివరాలను పరిశీలించి, ఆయా శాఖల అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు.

పగటిపూట వీధి దీపాలు వెలగకుండా చర్యలు

పగటిపూట కూడా వీధి దీపాలు వెలుగుతున్న సమస్యపై సీఎండీ ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లతో సమన్వయం చేసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణకు ఆటోమేటిక్ మానిటరింగ్ వ్యవస్థల ఏర్పాటు సహా ఆధునిక సాంకేతిక పరిష్కారాలను పరిశీలించాలని ఆదేశించారు. తద్వారా విద్యుత్ వృథాను అరికట్టి, ఇంధన పొదుపును ప్రోత్సహించాలని తెలిపారు.

భూగర్భ జలాలపై రైతులకు శాస్త్రీయ అవగాహన

గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల లభ్యతను గుర్తించేందుకు గ్రౌండ్‌వాటర్ డిటెక్టర్ పరికరాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు సీఎండీ తెలిపారు. ఈ పరికరాల ద్వారా బోర్‌వెల్‌లలో భూగర్భ జలాల స్థాయిని అంచనా వేసి, రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా సాగు విస్తీర్ణాన్ని నిర్ణయించుకోవడంతో పాటు, నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు సంబంధిత సూపరింటెండింగ్ ఇంజినీర్లు (స్తాజులు) ప్రత్యేక చొరవ తీసుకుని రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

వ్యవసాయ విద్యుత్ వినియోగం విషయంలో భూగర్భ జలాల లభ్యత, బోర్‌వెల్ నీటి సామర్థ్యంపై రైతులకు అవగాహన కల్పించాలని సీఎండీ సూచించారు. నీరు, విద్యుత్‌ను బాధ్యతాయుతంగా వినియోగించేలా వ్యవసాయ డిమాండ్ నిర్వహణ కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.

ప్రతి అధికారి తన పరిధిలోని విద్యుత్ సర్వీసులు, ణు=లు, ఫీడర్లు, సబ్‌స్టేషన్లు, పెండింగ్ పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షించాలని సీఎండీ ఆదేశించారు.

విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడం, రానున్న వేసవి విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడం, సంస్థ ఆదాయాన్ని పెంపొందించడం, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని సర్కిళ్ల అధికారులు సమన్వయంతో, క్రమశిక్షణతో, పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలని జితేష్ వి. పాటిల్ దిశానిర్దేశం చేశారు.

విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడం, వేసవి గరిష్ట డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడం, సంస్థ ఆదాయాన్ని పెంపొందించడం, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని సర్కిళ్ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జితేష్ వి. పాటిల్ దిశానిర్దేశం చేశారు.

పురోగతి సాధించిన సర్కిళ్లకు అభినందనలు

గత సమీక్షతో పోలిస్తే పలు డివిజన్లు, సెక్షన్లు, సబ్‌డివిజన్లు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పనుల పురోగతి సాధించడంపై సీఎండీ సంతృప్తి వ్యక్తం చేసి సంబంధిత అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన ప్రాంతాలు కూడా పనుల వేగాన్ని పెంచి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

సరూర్‌నగర్ పరిధిలో విద్యుత్ సామర్థ్యం పెంపు - - 15,845 మంది వినియోగదారులకు ప్రయోజనం



హైదరాబాద్, నవంబర్ 21: జన తెలంగాణ

విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ఎ+స్తాణజూ చేపడుతున్న విద్యుత్ నెట్‌వర్క్ బలోపేతం కార్యక్రమంలో భాగంగా సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని 33/11 కేవీ కొత్తపేట సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచారు.

ఈ సబ్‌స్టేషన్‌లోని స్తా=-1 సామర్థ్యాన్ని గతంలో ఉన్న 12.5 వీఎూ నుంచి 16 వీఎూకు పెంచి, శనివారం (21.11.2026) సాయంత్రం 4:45 గంటలకు విజయవంతంగా ఛార్జ్ చేశారు.

ఈ సామర్థ్య పెంపుతో కొత్తపేట సబ్‌స్టేషన్ పరిధిలోని శారదానగర్, వి.వి.నగర్, క్రాంతినగర్, సరూర్‌నగర్, పోచమ్మబాగ్, చెంచులగూడ కాలనీ, సాయినగర్, కృష్ణానగర్, కొండ్లనగర్, కొండ్లరాంనగర్, హుడా కాలనీ, చౌడి, బాపునగర్, సరస్వతీనగర్, ఉదయ్‌నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, త్యాగరాయనగర్, అంబేద్కర్‌నగర్ తదితర ప్రాంతాల విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం కలగనుంది.

ఈ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్య పెంపుతో సుమారు 15,845 మంది విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది. ముఖ్యంగా పెరుగుతున్న విద్యుత్ లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, ఓవర్‌లోడింగ్ సమస్యలను తగ్గించడానికి, సరఫరా నాణ్యతను మెరుగుపరచడానికి ఈ చర్య దోహదపడనుంది.

ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ ఆపరేషన్ విభాగం ఎస్ఈ ఎన్. లక్ష్మీనారాయణ, టెక్నికల్ డీఈ రాజారాం రెడ్డి, ప్రొటెక్షన్ విభాగం డీఈ ఆర్. హైమసమూర్తి, కన్స్ట్రక్షన్ డీఈ తిరుపతయ్య, లైన్స్ డీఈ కైలాష్, ఏఈలు విజయ్ భూపాలం, రవికుమార్, పూర్ణచంద్, ఎన్. ప్రీతి తదితర అధికారులు, లైన్స్ వింగ్, ప్రొటెక్షన్ వింగ్ ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచుతూ, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ఎ+స్తాణజూ నిరంతరం కృషి చేస్తోంది.

సందపల్లి చెరువుకు హైడ్రా రక్షణ కవచం

4 ఎకరాల మేర ఆక్రమణలు తొలగించిన హైడ్రా

హైదరాబాద్, నవంబర్ 21: జన తెలంగాణ

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండిపల్లి విలేజ్‌లోని సందపల్లి చెరువును హైడ్రా శనివారం కాపాడింది. చెరువులోకి జరిగి ప్రహరీ నిర్మించి.. పచ్చిక బైళ్లతో సామ్రాజ్యాన్ని సృష్టించాలనుకునే వారికి హైడ్రా చెక్ పెట్టింది. 4 ఎకరాల వరకూ చెరువులోకి జరిగి ప్రహరీ నిర్మించి ఆక్రమణలకు పాల్పడితే వాటిని హైడ్రా తొలగించింది. మొత్తం చెరువు విస్తీర్ణం 76 ఎకరాలు కాగా.. ఈ మేరకు చెరువు లోపల వైపు కబ్జాలకు ఆస్కారం లేకుండా హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే 100 గజాల విస్తీర్ణంలో నిర్మించిన ఇంటిని, ఆ పక్కనే తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్డును కూడా నేలమట్టం చేసింది. చెరువు లోపల భాగం నుంచి కబ్జాలు జరుగుతున్నట్టు సమాచారం అందుకున్న హైడ్రా క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలించింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నట్టు నిర్ధారించుకుని చర్యలు చేపట్టింది. స్థానిక ఇరిగేషన్ అధికారుల సమక్షంలో హైడ్రా అధికారులు 1600ల మీటర్ల మేర ఫెన్సింగ్ వేశారు. చెరువుకు చెందిన భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేశారు.

పిల్లల అభిప్రాయాలకు ప్రాధాన్యత

సైబరాబాద్‌ను బాలస్నేహపూర్వక నగరంగా తీర్చిదిద్దేందుకు 'లిసనింగ్ టు చిల్డ్రన్

చైల్డ్ ఫ్రెండ్లీ జవీజ' కార్యక్రమాన్ని ప్రారంభించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

హైదరాబాద్, నవంబర్ 21, జన తెలంగాణ

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ), యునిసెఫ్ (ఖచీ×జజుఖీ) మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ సహకారంతో 'లిసనింగ్ టు చిల్డ్రన్ -- చైల్డ్ ఫ్రెండ్లీ జవీజ' కార్యక్రమాన్ని శనివారం, నవంబర్ 21, 2026న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఘనంగా ప్రారంభించింది. పట్టణ ప్రణాళిక, అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పనలో పిల్లల అభిప్రాయాలు, ఆలోచనలు మరియు సూచనలకు ప్రత్యక్షంగా ప్రాధాన్యత కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరయ్యారు. అతిథులుగా యునిసెఫ్ చీఫ్ ఆఫ్ ఆఫీస్ శ్రీమతి ఖ్యాతి తివారీ మహిళా, శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి మోతి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జవీజ కమిషనర్ సృజన, ×ూా, అదనపు కమిషనర్ (ఖజణ) సుభద్రాదేవి, ×ఖీూ, యునిసెఫ్ ప్రతినిధి శ్రీ ఫిలిప్స్, ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఖజణ), ఖజణ సిబ్బంది, మండల విద్యాధికారి (వీజూ), జవీజ వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు. ఎనిమిది స్థానిక పాఠశాలలకు చెందిన 400 మందికి పైగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.

కార్యక్రమంలోని ముఖ్యాంశాలు

1. ఉద్యోగుల పిల్లల కోసం క్రెచ్ కేంద్రం ప్రారంభం:

కార్యక్రమానికి ముందు, జవీజ ఉద్యోగుల పిల్లల సంరక్షణ కోసం కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రెచ్ (శిశు సంరక్షణ కేంద్రం)ను ప్రముఖులు ప్రారంభించారు.

2. అధికారిక ప్రారంభోత్సవం:

జాతీయ గీతం తెలంగాణ గీతం ఆలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ముఖ్య అతిథి, అతిథులు, జవీజ కమిషనర్ మరియు అదనపు కమిషనర్ (ఖజణ) జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

3. ప్రముఖుల మాట్లాడుతూ

జవీజ కమిషనర్ సృజన, ×ూా స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం అదనపు కమిషనర్ సుభద్రాదేవి, ×ఖీూ కార్యక్రమం యొక్క లక్ష్యాలు, ప్రాధాన్యతను వివరించారు.

అతిథులు ఖ్యాతి తివారీ, మోతియునిసెఫ్ ప్రతినిధి ఫిలిప్స్ ప్రసంగిస్తూ, పిల్లల అవసరాలు, అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ పట్టణ పాలన సాగించాల్సిన ఆవశ్యకతను వివరించారు.

ముఖ్య అతిథి ఆరెకపూడి గాంధీ ప్రసంగిస్తూ, పిల్లలకు సురక్షితమైన, సమ్మిళితమైన బాలస్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించేందుకు జవీజ చేస్తున్న కృషిని అభినందించారు.

4. చైల్డ్ పార్టిసిపేషన్ చార్టర్‌పై సంతకాలు:

ఎమ్మెల్యే, జవీజ కమిషనర్, అదనపు కమిషనర్ ఇతర ప్రముఖులు లి'చైల్డ్ పార్టిసిపేషన్ చార్టర్'లిపై సంతకాలు చేశారు. జవీజ పరిధిలో పట్టణ ప్రణాళిక మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో పిల్లల భాగస్వామ్యాన్ని నిర్ధారించడంతో పాటు, వారికి సురక్షితమైన మరియు బాలస్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించేందుకు తమ నిబద్ధతను ప్రకటించారు.

5. మొబైల్ అంగన్‌వాడీ వాహనాల ప్రారంభం:





చిన్నారులకు బాల్య సంరక్షణ, పోషకాహారం మరియు ఇతర సేవలను మరింత విస్తృతంగా అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాల వాహనాలను ముఖ్య అతిథి మరియు ఇతర ప్రముఖులు జెండా ఊపి ప్రారంభించారు.

'లిసనింగ్ టు చిల్డ్రన్' -- విద్యార్థులతో ముఖాముఖి అభిప్రాయ సేకరణ కార్యక్రమం

ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా ఖజణ అధికారుల ఆధ్వర్యంలో 400 మందికి పైగా పాఠశాల విద్యార్థులతో ప్రత్యేకంగా ముఖాముఖి చర్చ మరియు అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులకు అల్పాహారంతో పాటు వివిధ రంగుల కాగితాలు, స్కెచ్ పెన్నులు మరియు మూడు రంగుల ప్రత్యేక అభిప్రాయ పెట్టెలను అందించారు. తద్వారా విద్యార్థులు తమ పరిసర ప్రాంతాలు, ప్రజా ప్రదేశాలు మరియు పౌర సదుపాయాలపై తమ అభిప్రాయాలు, అనుభవాలు మరియు సూచనలను స్వేచ్ఛగా తెలియజేసే అవకాశం కల్పించారు.

విద్యార్థుల నుంచి ప్రధానంగా మూడు అంశాలపై అభిప్రాయాలను సేకరించారు:

1. తమ పరిసర ప్రాంతాలు మరియు ప్రజా ప్రదేశాల్లో ప్రస్తుతం వారికి నచ్చిన అంశాలు ఏమిటి?

2. తమ దైనందిన జీవితంలో ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులు మరియు నచ్చని అంశాలు ఏమిటి?

3. భవిష్యత్తులో జవీజ చేపట్టాలని వారు కోరుకుంటున్న అభివృద్ధి పనులు మరియు మెరుగైన పౌర సదుపాయాలు ఏమిటి?

ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. సమ్మిళిత మరియు బాలల కేంద్రిత పట్టణ పాలన దిశగా జవీజ చేపట్టిన ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది. భవిష్యత్తులో పట్టణ ప్రణాళికలు, పౌర సదుపాయాలు మరియు ప్రజా మౌలిక వసతుల అభివృద్ధిలో చిన్నారుల ఆకాంక్షలు, అవసరాలు మరియు సూచనలకు తగిన ప్రాధాన్యత కల్పించేందుకు ఈ కార్యక్రమం పునాది వేయనుంది. పిల్లల అభిప్రాయాలను ఆలకించడం, వారి భాగస్వామ్యానికి విలువనివ్వడం మరియు సురక్షితమైన, ఆరోగ్యకరమైన, బాలస్నేహపూర్వక సైబరాబాద్‌ను నిర్మించడం పట్ల జవీజ తన నిబద్ధతను ఈ కార్యక్రమం ద్వారా పునరుద్ఘాటిస్తోంది.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 22, 2026

85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ వార్షిక సమావేశం

సాంకేతిక సమావేశం -- సంక్షిప్త సారాంశం

హైదరాబాద్ నవంబర్ 21 జన తెలంగాణ

తెలుగు సారాంశం

ఈ సమావేశంలో నదుల పునరుజ్జీవనం, ప్రాచీన నిర్మాణ పరిజ్ఞానం, తెలంగాణలో ప్రభుత్వ భవనాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారి భద్రతకు సంబంధించిన జియోపాథిక్ స్ట్రెస్‌పై భావనాత్మక అధ్యయనం, భవిష్యత్ రహదారి నెట్‌వర్క్ ప్రణాళిక వంటి ఐదు అంశాలపై ప్రసంగాలు జరిగాయి.

1. హైదరాబాద్ మూసీ నది పునరుజ్జీవనం

హైదరాబాద్‌లోని మూసీ నది 55 కిలోమీటర్ల పట్టణ పరిధిని పునరుజ్జీవింపజేయడానికి రూపొందించిన ప్రణాళికను వివరించారు. మురుగునీరు నదిలో కలవకుండా ట్రంక్ సీవర్ లైన్లు, మురుగునీటి మళ్లింపు నిర్మాణాలు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఖూలు) ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యం. నది ఒడ్డున రహదారులు, వంతెనలు, నీటి నిల్వ నిర్మాణాలు, నది ప్రవాహ మార్గం మెరుగుదల, ప్రజా ప్రదేశాలు మరియు వినోద సదుపాయాలు కూడా ప్రతిపాదించారు. పట్టణ ప్రాంతాన్ని ఐదు జోన్లుగా విభజించారు. నీటి నిర్వహణ, పచ్చదనం, భూవినియోగం, మౌలిక సదుపాయాలు, ఆర్థిక అంశాలపై సమగ్ర మాస్టర్ ప్లాన్లు రూపొందిస్తున్నారు. వరదల అంచనా, జలాశయాల నుంచి నీటి విడుదల, 100 సంవత్సరాల వరద పరిస్థితులను నిపుణులు మరియు సాంకేతిక సంస్థల సహకారంతో అధ్యయనం చేశారు. మొదటి దశలో పూడిక తొలగింపు, నదీగర్భం ఆకృతి మెరుగుదల, వరద రక్షణ గోడలు, ఒడ్డు బలోపేతం, మురుగునీటి వ్యవస్థలు, ఖూలు మరియు రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేపట్టనున్నారు. చర్చలో వర్షపాతం తీవ్రత, వరద ప్రవాహాలు, ప్రస్తుత వంతెనల పునాదుల వద్ద మట్టి కొట్టుకుపోవడం, పునాది స్థిరత్వం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు సూచించారు.

2. ప్రాచీన విజ్ఞానం -- ఆధునిక ఇంజినీరింగ్‌లో దాని ప్రాముఖ్యత

దేవాలయాల ప్రణాళిక, నిర్మాణం, విడదీయడం, తిరిగి నిర్మించడం వంటి పనుల్లో స్థపతులు మరియు శిల్పుల పాత్రను ప్రసంగకర్తలు వివరించారు. కాకతీయుల కాలానికి చెందిన వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, తోరణాలు, స్తంభాలు వంటి నిర్మాణాలను ఉదాహరణలుగా చూపించారు. స్థల ఎంపిక, నిర్మాణ సామగ్రి, కొలతలు, నిర్మాణ అమరిక, నీటి నిర్వహణ మరియు శిల్పకళలో సంప్రదాయ నిర్మాణకారులకు ఉన్న పరిజ్ఞానాన్ని వివరించారు. ఈ వారసత్వాన్ని అధ్యయనం చేసి, నమోదు చేయడంతో పాటు సంప్రదాయ నిపుణులు, పరిశోధకులు, విద్యాసంస్థలతో కలిసి పనిచేయాలని సూచించారు. సంప్రదాయ జ్ఞానం ఆధునిక ఇంజినీరింగ్ ప్రమాణాలు, పరీక్షలు మరియు శాస్త్రీయ నిర్ధారణకు ప్రత్యామ్నాయం కాకుండా వాటికి





తోడ్పడాలి. ఈ రెండు విధానాల సమన్వయం వల్ల స్థానిక పరిస్థితులకు అనుగుణమైన, మన్నికైన, సాంస్కృతిక విలువలను కాపాడే మౌలిక సదుపాయాలు నిర్మించవచ్చు.

3. ప్రభుత్వ భవనాల మౌలిక సదుపాయాల్లో తెలంగాణ అభివృద్ధి

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ భవనాల మౌలిక సదుపాయాలు గణనీయంగా విస్తరించాయని రోడ్లు మరియు భవనాల శాఖ వివరించింది. రాష్ట్ర విభజన సమయంలో అందిన సుమారు 70 లక్షల చదరపు అడుగుల భవన విస్తీర్ణం, ప్రస్తుతం దాదాపు 839 లక్షల చదరపు అడుగులకు పెరిగినట్లు ప్రదర్శనలో పేర్కొన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు, టెండర్ విధానాల్లో సంస్కరణలు, కన్సల్టెంట్ల ఎంపిక, మాడ్యులర్ ప్రణాళిక, ××ులు మరియు విశ్వవిద్యాలయాల ద్వారా సాంకేతిక సమీక్షలు, కోవిడ్ సమయంలో వైద్య సదుపాయాల అవసరం ఈ అభివృద్ధికి ప్రధాన కారణాలుగా వివరించారు. జిల్లా కలెక్టరేట్లు, న్యాయ భవనాలు, ఆసుపత్రులు, వైద్య మరియు నర్సింగ్ కళాశాలలు, విద్యాసంస్థలు, దేవాలయాలు, స్మారక నిర్మాణాలు ముఖ్యమైన ప్రాజెక్టులుగా ప్రస్తావించారు. మాడ్యులర్ రూపకల్పన మరియు మెరుగైన ప్రణాళిక వల్ల ఖర్చు, నిర్మాణ సమయం తగ్గినట్లు తెలిపారు.

4. జియోపాథిక్ స్ట్రెస్ -- రహదారి భద్రతపై భావనాత్మక అధ్యయనం

భూగర్భంలోని భౌగోళిక పరిస్థితులు, భూమికి సంబంధించినట్లు ప్రతిపాదించిన విద్యుదయస్కాంత ప్రభావాలు, ఒకే ప్రదేశంలో పునరావృతమయ్యే ప్రమాదాల మధ్య సంబంధం ఉండవచ్చనే భావనను ప్రసంగకర్త వివరించారు. ఈ అంశం ప్రస్తుతం ×=జ కోడ్‌లు లేదా సాధారణ రహదారి భద్రతా మార్గదర్శకాలలో లేదని, దీనిపై మరింత పరిశోధన అవసరమని స్పష్టం చేశారు. నిర్మల్ జిల్లాలోని ప్రమాదకర ప్రాంతాలపై కేస్ స్టడీని ప్రస్తావించారు. ప్రాథమిక క్షేత్రస్థాయి పరిశీలనతో పాటు గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్, ఎలక్ట్రికల్ రెసిస్టివిటీ పద్ధతుల ద్వారా శాస్త్రీయ పరిశీలన చేయాలని సూచించారు. ఈ ప్రతిపాదనను రహదారి ప్రమాదాలకు నిర్ధారిత కారణంగా కాకుండా, మరింత అధ్యయనం చేయాల్సిన అంశంగా సమర్పించారు.

5. తెలంగాణకు వినూత్న రహదారి నెట్‌వర్క్ ప్రణాళిక

తెలంగాణ రైజింగ్ విజన్ 2047కు అనుగుణంగా రాష్ట్రవ్యాప్త రహదారి నెట్‌వర్క్ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నట్లు చివరి ప్రసంగంలో వివరించారు. రాష్ట్రంలో సుమారు 34,000 కిలోమీటర్ల రహదారి నెట్‌వర్క్ ఉంది. ప్రస్తుత మరియు భవిష్యత్ ప్రయాణికుల, సరుకు రవాణా డిమాండ్, జనాభా పెరుగుదల, రహదారుల సేవా స్థాయి, అనుసంధానం ప్రయాణ సమయాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళిక రూపొందిస్తున్నారు. రాష్ట్ర రాజధాని నుంచి జిల్లాలకు, జిల్లా కేంద్రాల మధ్య, మండల కేంద్రాల మధ్య నిర్దిష్ట సమయాల్లో ప్రయాణించేలా రహదారి సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు రహదారి సామర్థ్యం లేన్-కిలోమీటర్లను గణనీయంగా పెంచాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ూజవతీఖశ్రీశ్రీ జశీఅఎశ్రీబంఅశీఅ

ఈ సమావేశం వారసత్వ పరిరక్షణ, పర్యావరణ స్థిరత్వం, ప్రభుత్వ మౌలిక సదుపాయాలు, రహదారి భద్రత మరియు దీర్ఘకాలిక రవాణా ప్రణాళికలను అనుసంధానించింది. మౌలిక సదుపాయాల అభివృద్ధి శాస్త్రీయ ఆధారాలతో, వాతావరణ మార్పులను తట్టుకునేలా, సమగ్రంగా మరియు ముందుచూపుతో జరగాలి. సంప్రదాయ జ్ఞానం నుంచి ఉపయోగకరమైన పాఠాలు తీసుకుంటూనే, కొత్త భావనలను శాస్త్రీయంగా నిర్ధారించుకోవాలన్నది ఈ సమావేశం ప్రధాన సందేశం.సాంకేతిక సమావేశం: జాతీయ రహదారుల పరిశోధన, సుస్థిర రహదారి నిర్మాణం మరియు డిజిటల్ మౌలిక సదుపాయాల నిర్వహణ

భారత రహదారుల కాంగ్రెస్ (×=జ), జూ×=-- సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జూ×=-జ==×) సంయుక్తంగా రూపొందించిన రహదారుల పరిశోధనా నివేదిక ఆధారంగా ఈ సాంకేతిక సమావేశం నిర్వహించారు. ఇందులో డిజిటల్ పరిశోధనా వేదికలు, పర్యావరణహిత నిర్మాణ పదార్థాలు, వంతెనల ఇంజినీరింగ్, రహదారి భద్రత, కృత్రిమ మేధస్సు, ఆధునిక రహదారి ప్రణాళిక వంటి అంశాలపై చర్చించారు.

జాతీయ పరిశోధనా డేటాబేస్ మరియు డిజిటల్ వేదిక

రహదారుల పరిశోధనకు సంబంధించిన వార్షిక నివేదికల ప్రచురణలో జాప్యాన్ని నివారించేందుకు జూ×=-జ==× క్లౌడ్ ఆధారిత డిజిటల్ పోర్టల్‌ను అభివృద్ధి చేసింది. దీని ద్వారా విద్యాసంస్థలు, నిర్మాణ సంస్థలు, కాంట్రాక్టర్లు తమ ప్రాజెక్టులు, పరిశోధనా పత్రాలు, థీసిస్‌లను 5 నుంచి 10 నిమిషాల్లో అప్‌లోడ్ చేయవచ్చు. ఇప్పటికే 100కు పైగా పైలట్ ప్రాజెక్టులను ఇందులో పొందుపరిచారు. భవిష్యత్తులో ఏడాదికి 1--2 లక్షల పరిశోధనా రికార్డులను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కృత్రిమ మేధస్సు ఆధారిత లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ూవీం) ద్వారా పరిశోధనలను విశ్లేషించి, ప్రెజెంటేషన్లు, ూణఖీ నివేదికలను ఆటోమేటిక్‌గా రూపొందించే సదుపాయాన్ని కూడా కల్పించారు.

సుస్థిర రహదారి నిర్మాణ పదార్థాలు

భారతదేశం బిటుమెన్ అవసరాల్లో సుమారు 40 శాతాన్ని దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో వ్యవసాయ వ్యర్థాల నుంచి బయో-బైండర్ల తయారీపై పరిశోధనలు చేపట్టారు. బయో-ఆయిల్‌ను బిటుమెన్‌లో 20--30 శాతం వరకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు. పుదుచ్చేరిలో ఇప్పటికే వాణిజ్య ఉత్పత్తి ప్లాంట్ ప్రారంభమైంది.

అలాగే, రీసైకిల్డ్ ఆస్ఫాల్ట్ పేవ్‌మెంట్ (=ూూ)ను రహదారి నిర్మాణంలో 35--45 శాతం వరకు ఉపయోగించే ప్రయోగాలు విజయవంతమయ్యాయి. స్టీల్ స్లాగ్‌ను సంప్రదాయ కంకర రాళ్లకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లో 6,000 కిలోమీటర్లకు పైగా ఫుల్ డెప్త్ రిక్లమేషన్ (ఖీణ=) పనులు చేపట్టారు. ×=జ 37 మార్గదర్శకాల సవరణలో భాగంగా మెకానిస్టిక్-ఎంపిరికల్ డిజైన్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నారు. దీని ద్వారా రహదారుల మన్నిక, పగుళ్లు, కుంగుదలను మరింత కచ్చితంగా అంచనా వేయవచ్చు.

కాంట్రాక్టు నిర్వహణ, భూసాంకేతిక మరియు వంతెనల ఇంజినీరింగ్

దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టు మధ్యవర్తిత్వ వివాదాల విలువ సుమారు రూ.1 లక్ష కోట్లకు చేరుకుంది. ఈ సమస్యలపై 225 మంది క్లయింట్లు, కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్ల నుంచి సేకరించిన సమాచారంతో 49 రకాల ప్రమాద కారకాలను విశ్లేషించారు. వివాదాలకు ప్రధాన కారణం కాంట్రాక్టు నిబంధనల కంటే వాటి అమలులో జరిగే విధానపరమైన లోపాలేనని గుర్తించారు. వీటిని ముందుగానే గుర్తించేందుకు ూ× ఆధారిత హెచ్చరిక వ్యవస్థను ప్రతిపాదించారు.

వంతెనల అనుసంధాన మార్గాల్లో భూమి కుంగిపోవడాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక అప్రోచ్ స్లాబ్‌లను అభివృద్ధి చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడే ప్రాంతాలను గుర్తించగా, ూవీ+ూ రహదారుల్లో జియోటెక్స్టైల్ సాంకేతికతను వినియోగించారు. సిగ్నేచర్ బ్రిడ్జిపై నిర్వహించిన పర్యవేక్షణలో 90 శాతానికి పైగా సెన్సార్ ఫలితాలు డిజైన్ అంచనాలకు సరిపోలాయి. వంతెనల భద్రతను నిరంతరం పర్యవేక్షించేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు.

పట్టణ రవాణా మరియు రహదారి భద్రత

పట్టణ ప్రాంతాల్లో సరుకు రవాణాను మెరుగుపరిచేందుకు రింగ్ రోడ్లు, సరుకు సమీకరణ కేంద్రాలు, ఎలక్ట్రిక్ ఫ్రైట్ కారిడార్లతో కూడిన 11 చర్యలను ప్రతిపాదించారు. వీశీ=ుఎ అధ్యయనం ప్రకారం, బహుళ లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేలపై గంటకు 80 కిలోమీటర్లు, పట్టణ ప్రధాన రహదారులపై గంటకు 35--50 కిలోమీటర్ల వేగ పరిమితిని సిఫారసు చేశారు.

అమరావతి రహదారి భద్రతా ఆడిట్‌లో ఎత్తైన నిలువు కాలిబాటల స్థానంలో వాహనాలు సులభంగా దాటగలిగే మౌంటబుల్ కర్బ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. భారతదేశంలో పూర్తి స్థాయి క్రాష్ బ్యారియర్ పరీక్షా కేంద్రం లేకపోవడం వల్ల విదేశీ ధ్రువీకరణపై ఆధారపడాల్సి వస్తోందని సమావేశంలో పేర్కొన్నారు.

డిజిటల్ రహదారి ప్రణాళిక మరియు ముగింపు సిఫారసులు

తమిళనాడుకు చెందిన పరిశోధకులు పైథాన్ ఆధారిత వెబ్ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేశారు. ఇది రహదారి అలైన్‌మెంట్, భూభాగ విశ్లేషణ, నీటి ప్రవాహాల గుర్తింపు, పేవ్‌మెంట్ డిజైన్, వ్యయ అంచనాలను ఒకే వేదికపై అందిస్తుంది. 80.88 కిలోమీటర్ల రహదారి మార్గంలో 81 నీటి ప్రవాహాల దాటవేత ప్రాంతాలను గుర్తించి, మట్టి తవ్వకం, నింపకం పరిమాణాలను కొన్ని నిమిషాల్లోనే అంచనా వేసింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ చలమూరి రామచంద్ర, సహాధ్యక్షుడు డాక్టర్ పి. లంగా నాలుగు ప్రధాన ప్రాధాన్యతలను సూచించారు. బయో-బైండర్లు, స్టీల్ స్లాగ్ వంటి పరిశోధనలను ×=జ ప్రమాణాల్లో చేర్చడం, ూ× ఆధారిత కాంట్రాక్టు నిర్వహణను అమలు చేయడం, వంతెనల నిరంతర పర్యవేక్షణను ప్రోత్సహించడం, జాతీయ పరిశోధనా పోర్టల్‌ను అన్ని రాష్ట్రాల ూఔణల్లో విస్తరించడం వాటిలో ముఖ్యమైనవి.

మొత్తంగా, పరిశోధన, ఆధునిక సాంకేతికత, పర్యావరణహిత నిర్మాణ పదార్థాలు, డిజిటల్ పరిజ్ఞానాన్ని సమన్వయం చేయడం ద్వారా భారతదేశ రహదారి వ్యవస్థను మరింత సురక్షితంగా, సమర్థవంతంగా, సుస్థిరంగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఈ సమావేశం స్పష్టం చేసింది.

సఫ్రాన్ సంస్థ నుంచి రూ.4,000 కోట్ల పెట్టుబడికి ప్రతిపాదన

డిసెంబర్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ సదస్సులో ఎంఓయూ కుదిరే అవకాశం

ఫ్రాన్స్‌లోని సఫ్రాన్ తయారీ కేంద్రాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ నవంబర్ 21: జన తెలంగాణ

హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఏరోస్పేస్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఫ్రాన్స్‌కు చెందిన ప్రపంచ ప్రఖ్యాత విమాన ఇంజిన్ల తయారీ సంస్థ సఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ తెలంగాణలో సుమారు రూ.4,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేసింది. ఈ భారీ పెట్టుబడి ప్రతిపాదన కార్యరూపం దాల్చితే రాష్ట్రంలో ఏరోస్పేస్, విమాన విడిభాగాల తయారీ రంగాలకు మరింత ఊతం లభించనుంది. డిసెంబర్ 2026లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ఈ పెట్టుబడికి సంబంధించి అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరే అవకాశం ఉంది.

ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా శనివారం పారిస్ సమీపంలోని ఎవ్రీ-కార్బెల్‌లో ఉన్న సఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ తయారీ కేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ ఉన్నతాధికారులతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడి అవకాశాలు, ఇప్పటికే కొనసాగుతున్న కార్యకలాపాల విస్తరణ, కొత్త తయారీ యూనిట్ల ఏర్పాటుపై చర్చించారు. బోయింగ్, ఎయిర్‌బస్ వంటి అంతర్జాతీయ విమాన తయారీ సంస్థలకు ఇంజిన్లను సరఫరా చేస్తున్న సఫ్రాన్ వంటి ప్రపంచ స్థాయి సంస్థ తెలంగాణలో



పెట్టుబడులకు ముందుకు రావడం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి కీలక పరిణామం.

హైదరాబాద్‌లో సఫ్రాన్ సంస్థ ఇప్పటికే గణనీయమైన స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి ఏరోస్పేస్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, పెట్టుబడులకు వేగంగా అనుమతులు కల్పించే ప్రభుత్వ విధానాలు తెలంగాణకు ప్రధాన బలమని వివరించారు. సఫ్రాన్ ప్రతినిధులతో జరిగిన సమావేశం ఎంతో ఫలప్రదంగా సాగిందని, డిసెంబర్‌లో జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ సదస్సుకు పారిస్ నుంచి సంస్థ ప్రతినిధి బృందాన్ని ఆహ్వానించినట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో సఫ్రాన్ ఇప్పటికే లీప్ విమాన ఇంజిన్లకు అవసరమైన రొటేటింగ్ పార్ట్స్ తయారీ కేంద్రం, సఫ్రాన్ ఎలక్ట్రికల్ అండ్ పవర్ తయారీ యూనిట్‌తో పాటు విమాన ఇంజిన్ల నిర్వహణ, మరమ్మతుల కోసం ప్రపంచంలోనే అతిపెద్ద కేంద్రాల్లో ఒకటైన లీప్ ఎంఆర్ఓ (వీ=ూ) సదుపాయాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో తన తయారీ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు సంస్థ ఆసక్తి చూపుతోంది.

సఫ్రాన్ సంస్థ అంతర్జాతీయ కార్యకలాపాలు, పౌర, సైనిక విమానాల ఇంజిన్ల రూపకల్పన, తయారీ, నిర్వహణ విధానాలను ఉప ముఖ్యమంత్రికి సంస్థ ప్రతినిధులు వివరించారు. అనంతరం తయారీ విభాగాన్ని సందర్శించిన భట్టి విక్రమార్క విమాన ఇంజిన్ల విడిభాగాల తయారీ, అసెంబ్లీ ప్రక్రియలను పరిశీలించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత కచ్చితత్వంతో కూడిన విడిభాగాలను తయారు చేస్తున్న విధానాలను ప్రత్యక్షంగా వీక్షించారు.

ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, సఫ్రాన్ సంస్థ ఇండస్ట్రియల్ అండ్ సప్లై చైన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లారెంట్ మజౌ, ఇండస్ట్రియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ రొటేటింగ్ పార్ట్స్ డైరెక్టర్ జూలియన్ డి'ఒరాజియో తదితరులు పాల్గొన్నారు.

రూ.4,000 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనను ఖరారు చేసేందుకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ సఫ్రాన్ సంస్థ ప్రతినిధులతో తదుపరి సంప్రదింపులు కొనసాగించనుంది. ఈ పెట్టుబడి సాకారమైతే తెలంగాణలో ఏరోస్పేస్ తయారీ రంగం మరింత విస్తరించడంతో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు కొత్త మార్గాలు ఏర్పడనున్నాయి.

?

అగ్రిగోల్డ్ బాధితులకు బాండ్ల వెరిఫికేషన్ షెడ్యూల్ విడుదల

రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా తేదీలు, కేంద్రాల వివరాలు ప్రకటించిన సీఐడీ

రూ.447 కోట్ల కుంభకోణం.. 1.65 లక్షల మంది బాధితులకు వెరిఫికేషన్



హైదరాబాద్,నవంబర్ 21: జన తెలంగాణ

అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు సంబంధించిన బాండ్ పత్రాల వెరిఫికేషన్ ప్రక్రియకు తెలంగాణ సీఐడీ శాఖ డైరెక్టర్ షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు, మండలాల వారీగా వెరిఫికేషన్ తేదీలు, కేంద్రాలు, వెరిఫికేషన్ నిర్వహించే అధికారుల వివరాలను ప్రకటించింది.

అగ్రిగోల్డ్‌కు సంబంధించిన సుమారు రూ.447 కోట్ల కుంభకోణంలో ఇప్పటికే ముగ్గురు నిందితులను సీఐడీ అరెస్టు చేసింది. ఈ వ్యవహారంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.65 లక్షల మంది బాధితులు ఉన్నట్లు గుర్తించారు. బాధితులకు సంబంధించిన డిపాజిట్ బాండ్ పత్రాలు, ఇతర ఆధారాల పరిశీలన కోసం ప్రత్యేకంగా వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపడుతోంది.

ఈ మేరకు జిల్లాలు, మండలాల వారీగా వెరిఫికేషన్ తేదీలు, నిర్వహించే ప్రదేశాలు, బాధ్యతలు నిర్వర్తించే అధికారుల వివరాలతో కూడిన సమగ్ర షెడ్యూల్‌ను సీఐడీ విడుదల చేసింది. వెరిఫికేషన్‌కు హాజరయ్యే బాధితులు తప్పనిసరిగా తమ వద్ద ఉన్న అగ్రిగోల్డ్ డిపాజిట్ బాండ్ పత్రాలు, సంబంధిత రశీదులు, గుర్తింపు కార్డులు తదితర అవసరమైన ఆధారాలను తీసుకురావాలని సూచించింది.

బాధితులు తమకు కేటాయించిన తేదీ, వెరిఫికేషన్ కేంద్రం వివరాలను పరిశీలించి, నిర్ణీత సమయంలో సంబంధిత అధికారుల ఎదుట హాజరుకావాలని సీఐడీ కోరింది. అగ్రిగోల్డ్ బాధితులందరికీ ఈ సమాచారాన్ని చేరవేయడంతో పాటు వెరిఫికేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మీడియా సంస్థలు విస్తృత ప్రచారం కల్పించాలని విజ్ఞప్తి చేస్తుంది.

గమనిక :

సీఐడీ విడుదల చేసిన జిల్లాల వారీ షెడ్యూల్, తేదీలు, కేంద్రాలు, అధికారుల వివరాల పట్టిక జత చేస్తున్నాము.

కల్తీ కల్లు తయారీకి వినియోగించే రసాయనాలు, మత్తు పదార్థాల సరఫరా దారుడిపై పీడీ యాక్ట్ అమలు..

హైదరాబాద్ నవంబర్ 21 జన తెలంగాణ

క్లోరల్ హైడ్రేట్ (జఎ), ఆల్ప్రజోలం సరఫరా కేసుల్లో కీలక నిందితుడిగా ఉన్న సిద్దగొని రంగయ్యపై పీడీ యాక్ట్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరి ఆదేశాలు..

కల్తీ కల్లు తయారీకి వినియోగించే క్లోరల్ హైడ్రేట్ (జష్ట్రశ్రీశీఝీశ్రీ ఎఎఎతీఝ్వ -- జఎ), ఆల్ప్రజోలం (ూశ్రీజూఝీఓశీశ్రీఝఎ) వంటి మత్తు పదార్థాలను అక్రమంగా సరఫరా చేస్తూ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న సిద్దగొని రంగయ్య (45)పై పీడీ యాక్ట్ (ూతీవజవఱ్అశీఅ శీట ఝఅస్త్రవతీశీబం ూష్అజఱ్అవం ూష్) అమలు చేశారు.

నిందితుడు సిద్దగొని రంగయ్యపై మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 25 కిలోల క్లోరల్ హైడ్రేట్ స్వాధీనం చేసుకున్న కేసుతో పాటు, నాచారం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో క్లోరల్ హైడ్రేట్ కేసు, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఆల్ప్రజోలం సరఫరాకు సంబంధించిన కేసు నమోదయ్యాయి.

ఈ విధంగా కల్తీ కల్లు తయారీకి వినియోగించే రసాయనాలు, మత్తు పదార్థాల అక్రమ సరఫరాలో కీలకంగా వ్యవహరిస్తూ ప్రజారోగ్యానికి, సమాజానికి హాని కలిగిస్తున్న నిందితుడిపై పీడీ యాక్ట్ అమలు చేయాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్



అవినాశ్ మహంతి ఆదేశించారు.

ఈ మేరకు మల్కాజిగిరి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి ప్రణవి, మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ హనుమంతరావు నిందితుడిపై నమోదైన కేసుల వివరాలు, సంబంధిత ఆధారాలతో కూడిన ప్రతిపాదనలను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరికి సమర్పించారు.

ఈ ప్రతిపాదనలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఈ నెల 11వ తేదీన ప్రొసీడింగ్స్ నంబర్ జ/3/4824/2026 ద్వారా పీడీ యాక్ట్ అమలుకు ఆదేశాలు జారీ చేశారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు నిందితుడు సిద్దగొని రంగయ్యపై పీడీ యాక్ట్ అమలు చేస్తూ, ప్రస్తుతం చర్లపల్లి కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న అతనికి ఎక్సైజ్ అధికారులు జైలులోనే నిర్బంధ ఉత్తర్వుల ప్రతులను అందజేశారు.

నిందితుడు యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామానికి చెందినవాడు.

తన స్వగృహం నుంచే క్లోరల్ హైడ్రేట్, ఆల్ప్రజోలం వంటి పదార్థాలను అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు.

కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే రసాయనాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా, సరఫరా వాటి ద్వారా ప్రజారోగ్యానికి కలిగే ముప్పును అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

రోజువారీ ఆఫీస్ పనుల్లో ఏఐ కీలకం

అంబేద్కర్ వర్సిటీ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి
అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ముగిసిన 'కార్యాలయ పరిపాలనలో కృత్రిమ మేధస్సు' పై శిక్షణ కార్యక్రమం

హైదరాబాద్, నవంబర్ 21, జన తెలంగాణ

2026: రోజు వారీ ఆఫీసు పనులను త్వరితగతిన, తక్కువ సమయంలో ఎక్కువ పనిచేయడానికి కృత్రిమ మేధస్సు (ూ×) కీలకంగా పనిచేస్తుందని డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో సెంటర్ ఫర్ స్టాఫ్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ (సీఎస్‌టీడీ), సెంటర్ ఫర్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ (సీఓఈఎల్) ఆధ్వర్యంలో "కార్యాలయ పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ూ× టశీతీ ూటటఱఅవ ూూఎఱఅఱఅర్‌తీఖ్‌అశీఅ)" అనే అంశంపై ఉద్యోగులకు నిర్వహించిన ఆరు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ.ఘంటా చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము చేసే పనికి అవసరమైన ఏఐ టూల్స్ సరైన విధంగా వినియోగించడం ద్వారా ఉద్యోగులు తమ పనితీరును మెరుగు పర్చుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యాలయ పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ూ×) సాధనాలను వినియోగించడం ద్వారా రోజు వారీ విధులను సులభతరం చేయవచ్చని, సంస్థాగత



కార్యకలాపాల నాణ్యతను పెంపొందించొచ్చని పేర్కొన్నారు. అయితే పూర్తిగా ఏఐ పై ఆధారపడడం మంచిది కాదన్నారు. ఏఐ తో పొంచి ఉన్న సమస్యలను కూడా తెలుసుకొని భాద్యతగా ఏఐ ని వాడాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిబ్బంది నూతన నైపుణ్యాలను అలవర్చుకోవాలని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ రోజువారీ విధుల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలని వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి సూచించారు.

కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్. విజయకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉద్యోగులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడం, తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యవసరమన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాల్లో నేర్చుకున్న అంశాలను కార్యాలయ విధుల్లో ఆచరణలో పెట్టడం ద్వారా పరిపాలనా సామర్థ్యం, చేసే పనిలో నాణ్యత మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సెంటర్ ఫర్ స్టాఫ్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొ.కె. శ్రీదేవి మాట్లాడుతూ గత 15 రోజులుగా రెండు బ్యాచ్ ల్లో యూనివర్సిటీ ఉద్యోగులకు దశలవారీగా శిక్షణ ఇచ్చామని, విశ్వవిద్యాలయంలోని బోధనేతర, సాంకేతిక సిబ్బంది విభాగాల్లో పనిచేసే సిబ్బందికి ప్రయోజనం చేకూరేలా రానున్న రోజుల్లో మరిన్ని శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రెండు దశల్లో శిక్షణను పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్ లను ప్రధానం చేశారు.

ప్రఖ్యాత పాత్రికేయులు, ఏఐ నిపుణులు శ్రీ. కూర్మనాథ్ గారు ఈ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమానికి ప్రధాన మెంటర్ గా వ్యవహరించారు. కార్యాలయాల్లో సులభంగా నోట్ ఫైల్ రాయడం, కార్యాలయ పరిపాలనా విధానాలు, సర్వీస్ రూల్స్, ప్రజలకు జవాబుదారు గా ఉండాల్సిన ఉద్యోగికి ఉండాల్సిన లక్షణాలు, చేయకూడని పనులు, అధికారిక పనుల్లో వివిధ ూ× సాధనాల వినియోగం, ఏఐ వాడడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి ఆయన శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం (×ఖజీబీూ) లబ్ధిదారుల నమోదు

మార్గదర్శకాలు జారీ

హైదరాబాద్ నవంబర్ 21 జన తెలంగాణ

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం (×అఎఅతీఖఎఖ ఖబ్‌బఎఖ జీవవజఱఅష్ట్రఱ దీఅఎఖ ఌూఎష్ట్రఱఎఖఎ -- ×ఖజీబీూ) కింద లబ్ధిదారుల నమోదు కోసం రాష్ట్ర ప్రణాళికా శాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది.

ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే బీమా పథకంలో నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో ఆయన/ఆమె నామినీలకు రూ.5 లక్షల బీమా పరిహారం అందుతుంది. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.

సమాజంలోని బలహీన వర్గాలకు ఆర్థిక భద్రత, సామాజిక రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర బీమా పథకాలను కూడా కొనసాగిస్తూ, వాటన్నింటినీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.

అర్హత ప్రమాణాలు

ప్రతి కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఈ పథకంలో నమోదు చేసుకునే అర్హత ఉంటుంది. సాధారణంగా కుటుంబం ప్రకటించిన సంపాదించే వ్యక్తికి ప్రాధాన్యత ఉంటుంది.

నమోదు చేసుకునే సమయానికి వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలి.

1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు ఈ పథకానికి అర్హులు.

వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులోని పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారు.

ఆధార్ కార్డులో పుట్టిన సంవత్సరం మాత్రమే నమోదై ఉంటే, సంబంధిత సంవత్సరం జూలై 1వ తేదీని పుట్టిన తేదీగా పరిగణిస్తారు.

ఆధార్ కార్డులో పుట్టిన తేదీ తప్పుగా ఉంటే, ముందుగా గుర్తింపు పొందిన ఆధార్ కేంద్రంలో సరిచేసుకున్న తర్వాతే ఈ పథకంలో నమోదు చేసుకోవాలి.

నమోదు కేంద్రాలు

అర్హులైన ప్రతి కుటుంబం సులభంగా ఈ పథకంలో నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక నమోదు శిబిరాలను నిర్వహించనుంది. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ స్థాయిలో, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన వార్డుల పరిధిలో ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తారు.

వృద్ధులు, దివ్యాంగులు, ఇతర బలహీన వర్గాల వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఎక్కువ కుటుంబాలు ఉన్న గ్రామ పంచాయతీలు, వార్డుల్లో అవసరాన్ని బట్టి అదనపు శిబిరాలు నిర్వహిస్తారు.

శిబిరాల నిర్వహణకు సంబంధించి వేదికలు, తేదీలు, బాధ్యతలు చేపట్టే అధికారుల వివరాలను ముందుగానే ఖరారు చేసి ప్రజలకు తెలియజేస్తారు. నమోదు ప్రక్రియ, నామినీ వివరాల నమోదు తదితర అంశాలపై శిక్షణ పొందిన సిబ్బందిని నియమిస్తారు.

శిబిరాల్లో కౌంటర్లు, కూర్చునేందుకు సౌకర్యం, తాగునీరు, విద్యుత్, ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. నెల రోజుల పాటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

నమోదు సమయంలో అవసరమైన వివరాలు, పత్రాలు

నమోదు శిబిరానికి వచ్చే కుటుంబాలు ఈ క్రింది వివరాలు, పత్రాలను తీసుకురావాలి.

ఆధార్ కార్డు.

రేషన్ కార్డు (అందుబాటులో ఉంటే).

మొబైల్ ఫోన్ నంబర్.

రేషన్ కార్డు ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న కుటుంబాలు తమకు కేటాయించిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) దుకాణంలో ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. అదనపు పత్రాలు అవసరమైతే ప్రభుత్వం లేదా సంబంధిత అధికార యంత్రాంగం అధికారికంగా జారీ చేసే సూచనల ద్వారా తెలియజేస్తారు.

నమోదు ప్రక్రియ

నమోదు సమయంలో బీమా పొందే వ్యక్తి, నామినీల వివరాలు, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకున్నప్పుడు బీమా పరిహారాన్ని వారి మధ్య ఏ విధంగా పంపిణీ చేయాలనే అంశాలను అధికారులు స్పష్టంగా వివరించాలి.

లబ్ధిదారుల వివరాలు పూర్తిగా, కచ్చితంగా, ఎలాంటి పునరావృత నమోదు లేకుండా నమోదు చేయాలి. రేషన్ కార్డు నంబరునే దరఖాస్తు ఫారం నంబరుగా పరిగణిస్తారు.

ఇతర జిల్లాకు చెందిన రేషన్ కార్డు కలిగిన కుటుంబాలు తమకు సమీపంలోని నమోదు శిబిరంలో దరఖాస్తు చేసుకోవచ్చు. వారి వివరాలను సంబంధిత స్వస్థల జిల్లా నుంచి సేకరిస్తారు. వివరాల పరిశీలనను స్వస్థల జిల్లాకు చెందిన అధికారులు చేపడతారు.

ఒక రేషన్ కార్డుపై ఒక దరఖాస్తుకు మాత్రమే అనుమతి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో జారీ చేసిన రేషన్ కార్డుల ఆధారంగానే నమోదు ప్రక్రియ చేపడతారు.

ఒకసారి నమోదు చేసుకున్న బీమా లబ్ధిదారుడికి బీమా రక్షణ ప్రారంభమైన తేదీ నుంచి సంబంధిత పాలసీ సంవత్సరం ముగిసే వరకు పూర్తి బీమా రక్షణ ఉంటుంది. ఈ కాలంలో లబ్ధిదారుడు గరిష్ఠ వయోపరిమితిని దాటినా, ఆ పాలసీ సంవత్సరం ముగిసే వరకు బీమా రక్షణ కొనసాగుతుంది.

శిబిరాల ద్వారా నమోదు (క్యాంప్ మోడ్)

శిబిరాల ద్వారా నమోదు చేయడం వల్ల దరఖాస్తుదారులకు నేరుగా అధికారులతో మాట్లాడే అవకాశం ఉంటుంది. వివరాలను పరిశీలించడం, సందేహాలను నివృత్తి చేయడం, అవసరమైన సమాచారాన్ని అక్కడికక్కడే సరిచేసుకోవడం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.

నమోదు సమయంలో కుటుంబం ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర బీమా పథకాల ద్వారా పొందుతున్న బీమా సౌకర్యాల వివరాలను కూడా దరఖాస్తులో నమోదు చేస్తారు. కుటుంబ సభ్యులకు నమోదు చేసిన వివరాలను చూపించి, బీమా పొందే వ్యక్తి, నామినీల వివరాలను ధ్రువీకరించుకోవాలని సూచిస్తారు.

నామినీల పేర్లు ఆన్‌లైన్ వ్యవస్థలో ఇప్పటికే నమోదై ఉన్న కుటుంబ సభ్యుల జాబితా నుంచి ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది.

ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకోవాలనుకుంటే, బీమా పరిహారంలో ప్రతి ఒక్కరికి ఎంత శాతం వాటా కేటాయించాలనే విషయాన్ని బీమా పొందే వ్యక్తి ప్రకటించిన మేరకు అధికారులు నమోదు చేస్తారు. ఈ వాటాలు పూర్తి సంఖ్యలో శాతాల రూపంలో ఉండాలి. మొత్తం వాటా 100 శాతానికి మించకూడదు.

ప్రతి నామినీకి సంబంధించిన పేరు, బీమా పొందే వ్యక్తితో ఉన్న సంబంధం, వయస్సు లేదా పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయాలి.

నామినీలలో ఎవరైనా మైనర్ (18 ఏళ్లలోపు వారు) అయితే, వారి తరఫున బీమా పరిహారాన్ని స్వీకరించేందుకు ఒక మేజర్ (18 ఏళ్లు నిండిన వ్యక్తి) పేరును అపాయింటీగా నమోదు చేయాలి. ఒకరి కంటే ఎక్కువ మంది మైనర్ నామినీలు ఉన్నా అనుమతిస్తారు. అపాయింటీగా నమోదు చేసే వ్యక్తి కుటుంబ సభ్యుడే అయి ఉండాల్సిన అవసరం లేదు.

విజయవంతంగా నమోదు పూర్తయిన ప్రతి లబ్ధిదారుడికి లావాదేవీ గుర్తింపు సంఖ్య (ట్రాన్సాక్షన్ ఐడీ)తో కూడిన రసీదు సందేశం పంపిస్తారు.

నమోదు సమయంలో వివరాల్లో తేడాలు, సాంకేతిక సమస్యలు లేదా ఇతర సందేహాలు ఎదురైతే, వాటి కారణంగా ఏ కుటుంబాన్నీ వెనక్కి పంపకూడదు. సమస్యను పరిష్కరించుకునేందుకు అవసరమైన మార్గదర్శకాలను అధికారులు అందించాలి.

ఫిర్యాదుల పరిష్కారం, ప్రత్యేక సమస్యల నిర్వహణ

ప్రతి నమోదు శిబిరంలో ఫిర్యాదులు, సందేహాలు, వివరాల్లో తేడాలు, ఇతర ప్రత్యేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్ లేదా బాధ్యతాయుత అధికారిని నియమించాలి.

ప్రతి ఫిర్యాదు లేదా సమస్యకు సంబంధించిన వివరాలు, కుటుంబ గుర్తింపు సమాచారం, ఫిర్యాదు అందిన తేదీ, బాధ్యత వహించే అధికారి, తీసుకున్న చర్యలను రికార్డుల్లో నమోదు చేయాలి.

సమస్యను పరిష్కరించుకునేందుకు అవసరమైన చర్యలు, ఎవరిని సంప్రదించాలి అనే విషయాలను సంబంధిత కుటుంబాలకు స్పష్టంగా తెలియజేయాలి.

పరిష్కారం కాని సమస్యలను రోజువారీ జిల్లా స్థాయి సమీక్షలో పరిశీలించాలి. రాష్ట్ర స్థాయిలో స్పష్టత అవసరమైన అంశాలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి.

కుటుంబానికి సంబంధించిన సమాచారం అందుబాటులో లేకపోయినా, లేదా వివరాల్లో మార్పులు, సవరణలు అవసరమైనా, సరైన మార్గదర్శకత్వం ఇవ్వకుండా ఏ కుటుంబాన్నీ నమోదు శిబిరం నుంచి వెనక్కి పంపకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

రూ. 2.80 లక్షల క్లోరో హైడ్రేడ్ పట్టివేత..

56 కేజీల క్లోరో హైడ్రేడ్ స్వాధీనం..
కామారెడ్డి నుంచి హైదరాబాద్‌కు కారులో సిహెచ్ తరలింపు..
జాతీయ రహదారి.. కంది వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ వాహనాన్ని సీజ్
ఇద్దరిపై కేసు నమోదు.. ఒకరి అరెస్ట్..

హైదరాబాద్ నవంబర్ 21 జన తెలంగాణ



కల్తీ కల్లు తయారీకి ఆక్రమార్కులు పక్కదారుల్లో క్లోరో హైడ్రేడ్, ఆల్ఫోజోలం రవాణ చేస్తూ కల్తీ కల్లు తయారీకి దోహదం చేస్తున్నారు.

ఇలాంటి ఆక్రమార్కుల భరతం పట్టాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి ఇచ్చిన అదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ టీమ్‌లు దాడులను ముమ్మరం చేశారు. ఈ దాడుల్లో భాగంగా శనివారం మెదక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ 56 కేజీల క్లోరో హైడ్రేడ్‌ను పట్టుకున్నారు.

వివరాల్లోకి వెళితే..

కల్తీ కల్లు తయారీకి వినియోగించే 56 కేజీల క్లోరో హైడ్రేడ్ (సిహెచ్) ను మెదక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సీఐలు శ్రీనివాస్, బిజ్జానాయక్, ఎస్సై శంకర్‌లు సిబ్బంది కలిసి పట్టుకున్నారు.

కామారెడ్డి నుంచి హైదరాబాద్‌కు మారుతి కారులో ఆక్రమంగా సీహెచ్‌ను తరలిస్తు ఉండగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ పట్టుకున్నారు.

ఈ కేసులో 28 కేజీల రెండు క్లోరో హైడ్రెడ్ బ్యాకులను ఎన్‌ఫోర్స్ మెంట్ టీమ్ స్వాధీనం చేసుకున్నారు.

ముందస్తు సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ జాతీయ రహదారి 161,165 రహదారుల్లో వాహనాల తనిఖీలు ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ చేపట్టింది.

కంది గ్రామం వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ కారును నిలిపి తనిఖీలు నిర్వహించగా కారులో సీహెచ్ లభ్యమయ్యిందని సీఐ తెలిపారు.

కారులో ఉన్న ఉమా కాంత్ గౌడ్ (28)ని అదుపులోకి తీసుకొని విచారించారు.

ఉమాకాంత్‌గౌడ్‌కు బావ అయిన తిప్పారం వెంకట్ గౌడ్ (40) కారులో సీహెచ్‌ను తీసుక వెళ్లి హైదరాబాద్‌లో ఇచ్చి రమ్మని ఇచ్చిన అదేశాల తీసుక వస్తున్నట్లు నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు వెంకట్‌గౌడ్‌పై కూడ కేసు నమోదు చేశారు.

తిప్పారం వెంకట్ గౌడ్ సీహెచ్, ఆల్ఫోజోలం వ్యాపారం చేస్తున్నట్లు విచారణలో వెల్లడయ్యింది.

పట్టుకున్న క్లోరో హైడ్రెడ్ 56 కేజీల విలువ రూ.2.80 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.

సీహెచ్‌తోపాటు మారుతి కారును కూడ సీజ్ చేసినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

సీహెచ్‌ను, కారును నిందితుడిని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ తెలిపారు.

సీహెచ్‌ను పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి, జాయింట్ కమిషనర్ అంజన్‌రావు, మెదక్ డిప్యూటి కమిషనర్ ఏ.చెంద్రయ్య, అసిస్టెంట్ కమిషనర్ డి.గాయత్రి అభినందించారు.

మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో పారిశుధ్య కార్మికుల సమస్యలను సమీక్షించిన జాతీయ పారిశుధ్య కార్మికుల కమిషన్ సభ్యుడు

సైబరాబాద్, డిసెంబర్ 21: జన తెలంగాణ

జాతీయ పారిశుధ్య కార్మికుల కమిషన్ సభ్యులు కరం సింగ్ కర్మా, పారిశుధ్య కార్మికులు పారిశుధ్య కార్మికుల సమస్యలు, సంక్షేమాన్ని సమీక్షించేందుకు జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ అనే మూడు మున్సిపల్ కార్పొరేషన్ల ప్రతినిధులతో సమావేశమయ్యారు.

ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్,ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి, ఐఏఎస్ తో పాటు జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీల అదనపు కమిషనర్లు (ఆరోగ్యం & పారిశుధ్యం); అదనపు కమిషనర్ (పరిపాలన); సీఎంఓహెచ్; ఎస్ఈ (ఎస్‌డబ్ల్యూఎం & రవాణా); పర్సనల్ ఆఫీసర్ (ఎల్‌డబ్ల్యూఎస్); ఈఈ (ఎస్‌డబ్ల్యూఎం & రవాణా) హాజరయ్యారు. ఇతర ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు, సఫాయి కర్మచారి సంఘాల కార్యనిర్వాహకులు పారిశుధ్య కార్మికులు.

విచ్చేసిన గౌరవ సభ్యులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన, హాజరైన సంఘ నాయకులను, కార్మికులను మరియు అధికారులను తమ సమస్యలను తెలియజేయవలసిందిగా ఆహ్వానించారు. లేవనెత్తిన సమస్యలలో ఇవి ఉన్నాయి:

లిపారిశుధ్య కార్మికులు మరియు ూూ డ్రైవర్ల కోసం ఆరోగ్య కార్డులు,ూూజు కిట్లు బీమా సౌకర్యం

ూళీ కనీస వేతనాల చెల్లింపు, మరియు సమాన పనికి సమాన వేతనం అనే సూత్రం పదోన్నతులు, ఖాళీల భర్తీ మరియు అవుట్‌సోర్స్ నియామకాలుకీటక శాస్త్ర కార్మికుల హాజరు, భర్తీ మరియు సేవా సమస్యలు

రుణం లేదా సబ్సిడీ మద్దతుతో, దీూ పబ్లిక్ టాయిలెట్ టెండర్లను సఫాయి కర్మచారిల కోసం రిజర్వ్ చేయడం

యాంత్రిక స్వీపింగ్ మరియు జుఎ ఛార్జింగ్ పాయింట్ల వద్ద సఫాయి కర్మచారిలకు పని

పారిశుధ్య కార్మికుల కాలనీలలో కమ్యూనిటీ హాళ్లు, జిమ్‌లు, లైబ్రరీలు మరియు ఆట పరికరాల వంటి సంక్షేమ సౌకర్యాలు

వారి విజ్ఞప్తులకు స్పందిస్తూ, పారిశుధ్య కార్మికులు / సఫాయి కర్మచారిల జీతాలను పెంచాలని కోరుతూ ప్రభుత్వానికి ఒక అధికారిక ప్రతిపాదనను సమర్పించాలని కరం సింగ్ కర్మ మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లను అభ్యర్థించారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య బీమా సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వం నిర్దేశించిన అన్ని సౌకర్యాలు, సంక్షేమ ప్రయోజనాలను వారికి ఎలాంటి జాప్యం లేకుండా అందేలా చూడాలని ఆయన కమిషనర్లను కోరారు. కమిషనర్లు గౌరవ సభ్యులకు మరియు కార్మికులకు త్వరితగతిన పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు మరియు పారిశుధ్య కార్మికుల సంక్షేమానికే అత్యంత ప్రాధాన్యత ఉంటుందని పునరుద్ఘాటించారు.

మూడు మున్సిపల్ కార్పొరేషన్ల సమన్వయ చర్యల ద్వారా పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడం, వారి సామాజిక భద్రత, సంక్షేమం పని పరిస్థితులను బలోపేతం చేయడంపై ఈ సమావేశం దృష్టి సారించింది.

విధి నిర్వహణలో మృతి చెందిన గిగ్ వర్కర్ల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక భరోసా

రాహుల్ గాంధీ ప్రకటించిన హామీ మేరకు బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేసిన మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి
రాహుల్ గాంధీ సభలో బాధిత కుటుంబాల తరపున గిగ్ వర్కర్లు చెక్కులు అందుకోగా.. నేడు సచివాలయానికి స్వయంగా వచ్చి మంత్రి చేతుల మీదుగా చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు
ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు

హైదరాబాద్, నవంబర్ 21 జన తెలంగాణ

విధి నిర్వహణలో మృతి చెందిన గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని శక్తి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు.

ఇటీవల హైదరాబద్‌లో జరిగిన సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించిన హామీ మేరకు విధి నిర్వహణలో మృతి చెందిన స్విగ్గీ డెలివరీ వర్కర్ వల్లూరి సందీప్ కుటుంబానికి, ఉబర్ డ్రైవర్ అలుగోలా శ్యామ్ కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

ఆరోజు రాహుల్ గాంధీ సభలో బాధిత కుటుంబసభ్యులు అందుబాటులో లేకపోవడంతో వారి తరపున చెక్కులను గిగ్



వర్కర్లు స్వీకరించారు. కాగా, శనివారం బాధిత కుటుంబ సభ్యులు స్వయంగా తెలంగాణ సచివాలయానికి వచ్చి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా చెక్కులను అందుకున్నారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, మంత్రి వివేక్ వెంకటస్వామికి , రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తమ కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు తమ కుటుంబాల జీవనోపాధి కోసం ప్రతిరోజూ ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని, విధి నిర్వహణలో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న సందర్భాల్లో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మంత్రి వివేక్ తెలిపారు. ఇలాంటి కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతగా భావించి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అసంఘటిత రంగ కార్మికులతో పాటు గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (ంఘూఔఖ) వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

'ఆలోచన' సినిమా మేకింగ్ వీడియో విడుదల ... ఈ సినిమా 27న విడుదల

జన తెలంగాణ సినిమా

పి.ఎస్.జె. ఫిలిమ్స్ కో బ్యానర్ మీద ప్రదీప్ కుమార్, గుండబోయిన శ్రీనివాస్ నిర్మాణంలో సురేందర్ చాచా తెరకెక్కించిన చిత్రం 'ఆలోచన'. ఈ మూవీలో +.ఎ.నారాయణ రావు, ప్రసాద్ బాబు, నరసింహరాజు, మహర్షి రాఘవ, జయలలిత, రజన్ హరి, బెన్నీ సుధాకర్ వంటి వారు కీలక పాత్రలో, సుజనా,అనుపమ స్వాతి, మాధవి, అద్వైక జెస్సీ, హసిత, జెన్నీ,ప్రసాద్ రామ్, నరేంద్ర, ముఖ్య పాత్రల్లో నటించారు. నవంబర్ 27న 'ఆలోచన' మూవీని గ్రాండ్‌గా రిలీజ్ ప్రపంచవ్యాప్తంగా చేయబోతోన్నట్టుగా ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో నిర్మాత ప్రదీప్ మాట్లాడుతూ... మమ్మల్ని ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. ఆలోచన మూవీకి 2 ఇయర్స్ నుంచి స్క్రిప్ట్ పైన వర్క్ చేశాము. 27కి రిలీజ్ అవుతుంది. అందరూ థియేటర్‌కి వచ్చి సినిమా చూడాలని కోరుకుంటున్నా అన్నారు.

హీరో బెన్నీ మాట్లాడుతూ... నేను మంచి యాక్టర్స్‌తో కలిసి నటించాను. నా అదృష్టం ఇంత మంచి సీనియర్స్‌తో కలిసి నటించడం. నాకు ఇంత మంచి అవాశం ఇచ్చినందుకు దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు. మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్.

హీరోయిన్ జెస్సీ మాట్లాడుతూ... నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు చాలా థ్యాంక్స్. ఆడియన్స్ అందరూ మా సినిమాని సపోర్ట్ చేసి హిట్ చేయాలని కోరుకుంటున్నాను. ఇంత మంది సీనియర్ యాక్టర్స్‌తో కలిసి నటించడం నా అదృష్టం.

డైరెక్టర్ చాచా సురేందర్ మాట్లాడుతూ... టీమ్‌లో ఉన్న పెద్దలు. పూజ్యులుగా మిగిలిన నారాయణరావుగారికి అందరికీ కృతజ్ఞతలు. మా డీఓపీ సురేందర్‌రెడ్డి ఒక 2ఎపిసోడ్స్ చేస్తే అక్కడ పరిచయం అయ్యారు. ఆయన నాకు గురువుగారిలాంటి వారు. ఆర్ట్ డైరెక్టర్ గిరీష్ వీరందరూ కూడా నాకు ఫ్రెండ్స్.

మ్యూజిక్ డైరెక్టర్ వియాన్ నాకు తమ్ముడు లాంటి వాడు. నేను ప్లాన్ చేసుకున్న ప్రకారం చేయడానికి సహకరించిన నా నిర్మాతలకు చాలా చాలా కృతజ్ఞతలు అన్నారు.

నటి మాధవి మాట్లాడుతూ... నాకు ఇంత మంచి గొప్ప అవకాశం ఇచ్చినందుకు దర్శకనిర్మాతలకు చాలా చాలా కృతజ్ఞతలు అన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ భరద్వాజ మాట్లాడుతూ... ఈ చిత్రం పిల్లలకు మాత్రమే లాంటి సినిమా. కచ్చితంగా పిల్లలు చూడాల్సిన సినిమా. పిల్లలు తల్లిదండ్రులను నగరాల్లో వదిలేసి విదేశాలకు వెళ్ళడం అనే అంశాన్ని తీయడం మంచిది. ఏది ఏమైనా మంచి సినిమా. మంచు పల్లకి సినిమాకి దీనికి పోలిక కనిపిస్తుంది. ఐదుగురు కుర్రాళ్ల సినిమాగా ఉంటుంది. నెగిటివ్, పాజిటివ్ అంశాన్ని చూపించారు. అందుకు దర్శకుడ్ని అభినందించాలి. మారిన సామాజిక స్థితిగతుల గురించి కూడా చూపించి ఉంటే బావుండేది. ఏది ఏమైనా చాలా మంచి సినిమా తీశారు. ఇంత మంచి సినిమా తీసినందుకు దర్శక నిర్మాతలను అభినందిస్తున్నాను.

నటి అనుపమ మాట్లాడుతూ... ముందుగా మా డైరెక్టర్ సురేందర్ చాచా గారికి కృతజ్ఞతలు. ఇంత మంది పెద్దవాళ్ళతో కలిసి నటించడం నా అదృష్టం. నాకు ఇంత మంచి అవకాశం లభించడం నా పూర్వజన్మసుకృతం.

కెమెరామెన్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ఈ సినిమా ఆలోచన సురేందర్ చాచా ముందుగ ప్రపోజల్ తీసుకువచ్చారు. నేను ఆ నలుగురు చేసినప్పుడు ఆ సినిమా ఆడుద్దా లేదా అనే డౌట్ ఉండేది. కానీ ఈ నిర్మాతలకు అసలు డౌట్ లేదు. చాచా ఈ సినిమా పెయింటింగ్ లాగా చేద్దాం అన్నారు. అప్పుడు నాకు టఫ్‌గా అనిపించింది. ఈ చిత్రానికి బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ చాలా సపోర్ట్ చేశారు. ఈ కథని అందరూ ఎంతో బాగా నమ్మారు. యాక్టర్స్ ఎంత బాగా ఇన్‌వాల్వ్ అయి చేశారు. అన్నది మూవీ చూస్తే మీకు అర్థమవుతుంది. ఆడియో అనేది సినిమాకి ఎంత అవసరమో ఈ సినిమా చూస్తే అర్థమవుతుంది. చాచా ఈ సినిమా తరువాత అంతా అద్భుతాలే చేస్తారు అని చెప్పవచ్చు. మా చాచా ఆలోచనలు అవి చాలా డిఫరెంట్. మేము కలిసి మరో సినిమా చేయాలనుకుంటున్నాను. సురేష్‌కొండేటి ఎవరికీ అందని అంత ఎత్తుకి ఎదిగిపోయారు. చాలా థ్యాంక్స్ . మా సినిమాని ఇంతలా ప్రోత్సహిస్తున్నందుకు. ఆయన తీసుకునే డెసిషన్స్ చాలా గొప్పగా ఉంటాయి. ఆయన ఆలోచన విధానం చాలా బావుంటుంది. అందుకే ఎవ్వరికీ అందని అంత ఎత్తుకి ఎదిగిపోయారు.

సురేష్‌కొండేటి మాట్లాడుతూ... నేను ఇలాంటి సినిమాలు మన ఎస్‌కె పిక్చర్స్ ద్వారా రిలీజ్ చేశాం. ఈసినిమా చాలా

అద్భుతమైన సినిమా.అందరూ థియేటర్‌కి వచ్చి సినిమా చూడాలని కోరుకుంటున్నా. ఇక సినిమా టికెట్ రేట్ కేవలం 100 రూపాయలకి మాత్రమే పెట్టడం జరిగింది. 60ఏళ్ళు వచ్చిన సీనియర్స్ ఎవరైనా థియేటర్స్ వద్దకి వచ్చి ఆధార్ కార్డు చూపిస్తే సినిమా ఫ్రీగా చూడవచ్చు. చాలా అద్భుతంగా ఈ సినిమా సీనియర్ సిటిజన్స్ అందరూ వచ్చి చూడొచ్చు. పెద్దవాళ్ళు ఏదో ఒక సన్నివేశంలో కనెక్ట్ అవుతారు. ప్రతీ యువత కూడా చూడాలి వారు వయసు మళ్ళిన తరువాత వారి లైఫ్ కూడా ఇంతే అని తెలుసుకుంటారు. ఈ ఆధారకార్డు 3 రోజులు పెట్టడం జరిగింది.



నటుడు హరి మాట్లాడుతూ... నేను రాజమండ్రి నుంచి వచ్చాను. లేటు అయింది అందరికీ క్షమాపణలు. ముఖ్యంగా నా ప్రయత్నం లేకుండా ఏదైనా ఒక పాత్ర వస్తే ఆ పాత్ర నాకు మంచి గుర్తింపు తీసుకువస్తుంది. ఇంత గొప్ప నటులతో చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇంత సీనియర్స్‌తో కలిసి చేయడం తో నేను క్రమశిక్షణ అనేది నేర్చుకున్నాను. ఈ సినిమాలో చాలా మంచి లెంగ్త్ ఉన్న క్యారెక్టర్. ఇంత లెంగ్త్ ఉన్న క్యారెక్టర్ ఎప్పుడూ రాలేదు. ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు నా కృతజ్ఞతలు. ముఖ్యంగా క్లైమాక్స్ చిత్రీకరణ చాలా అద్భుతంగా వచ్చింది. ఎమోషనల్ సీన్స్ సూపర్బ్.

సినియర్ నటి జయలలిత మాట్లాడుతూ... మా సినిమా మాకు ముద్దుగా ఉంటుంది. మన బిడ్డలు మనకి ముద్దుగా అన్నట్లు ఉంటుంది. చాచా గారు ఎందుకు ఆ పేరు పెట్టుకున్నారంటే చార్లిచాప్లిన్‌కి ఆయన అభిమాని అందుకే ఆయన పేరు పెట్టుకున్నారు. నేను ఏ పాత్ర చేసినా చాలా ఎక్స్‌పెక్టెడ్‌గా చేస్తాను. కానీ ఈ సినిమా ఏ ఎక్స్పెక్టేషన్ లేకుండా ఈ సినిమా చేశాను. కానీ సినిమా చాలా బాగా వచ్చింది. సహకరిస్తున్న కాట్రగడ్డ ప్రసాద్ గారికి కృతజ్ఞతలు .మా బంగారం సురేష్ కొండేటి ఈ సినిమాని ఇంత ముందుకు తీసుకువెళుతున్నందుకు ఆయనకు పాదాభివందనాలు అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ మాట్లాడుతూ... సంతోషం సురేష్‌కొండేటిగారికి కృతజ్ఞతలు. సినిమాని ఎంతో బాగా ముందుకు తీసుకువెళుతున్నాను. నేను ఈ సినిమా గురించి ఒక పాటలో చెపుతాను. ఆ పాట రాసిన ప్రతాప్ రాజులపల్లి గారికి కృతజ్ఞతలు. నాకు ఈ సినిమాకి మ్యూజిక్ ఇచ్చే అదృష్టం దక్కింది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు చాచా అన్నకి చాలా థ్యాంక్స్

నటుడు ప్రసాద్‌రావు మాట్లాడుతూ... చాచాగారునాకు మంచి పాత్ర ఇచ్చారు. తెర వెనుక నేను ఎడిటర్‌గా పనిచేశాను. నేను తెర మీద ఎడిట్ చేస్తూ వాళ్ళతో కలిసి నటించడం చాలా అదృష్టం. నాకు ఇంత మంచి అవకాశం కల్పించిన వారందరికీ చాలా థ్యాంక్స్ అన్నారు.

మ్యూజిక్ మాధవ్ మాట్లాడుతూ... భజగోవిందం లాంటి సాంగ్ ఉన్న సినిమా సూపర్బ్. లెజండరీ యాక్టర్స్‌తో ఈ సినిమా చేయడం ఆనందం.

నటుడు ప్రసాద్‌బాబు మాట్లాడుతూ... పెద్దలందరికీ నమస్కారం. మేము ముగ్గురం షూటింగ్ చేసేటప్పుడు. మాకు వయసులు అయిపోయినా కూడా ఇప్పటి యువతరంతో కలిసి నటించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఈ సినిమాలో మేము ఎక్కడా కనిపించం మా పాత్రలే కనిపిస్తాయి. మా సినిమాటోగ్రాఫర్ చాలా బాగా తీశారు. గిరి ఆర్ట్‌డైరెక్టర్ ఎంతో అద్భుతంగా చేశారు. ఈ సినిమాకి పని చేసిన ప్రతి ఒక్కరికి చాలా థ్యాంక్స్. ఈ సినిమా కాలేజీల్లో. స్కూళ్లలో చూపించమనడం చాలా థ్యాంక్స్ 27 దయచేసి థియేటర్లలో సినిమాని చూడండి. అందరికీ థ్యాంక్స్

నటుడు నర్సింహరాజు మాట్లాడుతూ.. ఈ సినిమాలో నేను నటించడానికి జీ.వి. నారాయణరావు కారణము. ఆయన నాకు స్నేహితుడు. ఆయనకు ఈ కథ చాలా ఇష్టం. ఆయన లేకుండా ఈ సినిమా రిలీజ్ అవ్వడం చాలా బాధగా ఉంది. ఎన్నో సినిమాలు చేసినా కొన్ని విడుదల కూడా అవ్వవు. అయితే డైలాగులు, టేకింగ్, ఆర్టిస్టులు, సురేందర్, సురేందర్ రెడ్డి వీరందరినీ చూసిన తరువాత నా ఆలోచన తప్పు వీరి ఆలోచనే కరెక్ట్ అనుకున్నా. చాలా బాగా అద్భుతంగా తీశారు. ఈ సినిమాకి సురేష్‌కొండేటి చేయడంతో దీనికి ఎంతో కళ వచ్చింది. అందరికీ ధన్యవాదాలు.

నటీనటులు : +.ఎ నారాయణ రావు, ప్రసాద్ బాబు, నరసింహరాజు, మహర్షి రాఘవ, జయలలిత, రజన్ హరి, బెన్నీ సుధాకర్ తదితరులు

టెక్నికల్ టీం

బ్యానర్ : పి.ఎస్.జె. ఫిలిమ్స్ కో
నిర్మాత : ప్రదీప్ కుమార్, శ్రీనివాస్ గుండబోయిన
దర్శకుడు : సురేందర్ చాచా
కెమెరామెన్ : టి. సురేంద్ర రెడ్డి
సంగీత దర్శకుడు : వియాన్
ఎడిటర్ : ఆర్.ఎల్. వర్మ
ఆర్ట్ డైరెక్టర్ : గిరీష్ దేవాంగ్
రిలీజ్ : ఎస్. కె. పిక్చర్స్.
పి ఆర్ ఓ : శ్రీధర్ శ్రీ

శేఖర్ మాస్టర్, రాహుల్ సిప్లిగంజ్, భాను మాస్టర్, రామ్ రాథోడ్ ముఖ్య అతిథులుగా వైభవం గా"నువ్వు రమ్మంటే" సాంగ్ లాంఛ్

జన తెలంగాణ సినిమా

ఆయాతి క్రియేషన్స్ పతాకం పై ధీ అభి, నైనిక అనసురు, రాను బొంబాయికి రాను ఫేమ్ లిఖిత నటించిన సాంగ్ "నువ్వు రమ్మంటే". ఈ పాటను ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ కొరియోగ్రాఫ్ చేయడం విశేషం. ఈ పాటను ఈ పాటను ప్రముఖ నిర్మాత సంధ్యా శ్రీధర్ కంతేటి నిర్మించారు. కుమార్. జి. దర్శకత్వం వహించారు. కల్యాణ్ కీస్ మ్యూజిక్ అందించారు. ఈ పాట విడుదల కార్యక్రమం ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ అతిథిగా హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో

సింగర్ రామ్ రాథోడ్ మాట్లాడుతూ – ఈ పాట లాంఛ్ కు నన్ను గెస్ట్ గా ఇన్వైట్ చేయడం సంతోషంగా ఉంది. గణేష్ మాస్టర్, శేఖర్ మాస్టర్, భాను మాస్టర్ తో కలిసి ఈ వేదిక షేర్ చేసుకోవడం గర్వంగా ఉంది. రాహుల్ సిప్లిగంజ్ అన్న ఇన్స్ పిరేషన్ తోనే నేను ఫోక్ సాంగ్స్ చేయడం ప్రారంభించాను. ఈ పాట పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్ సంధ్యా శ్రీధర్ కంతేటి మాట్లాడుతూ – నేను పవన్ కల్యాణ్ అభిమానిని. ఆయన ప్రతి సినిమాలో ఒక ఫోక్ సాంగ్ ఉంటుంది. ఆ సాంగ్స్ నాకు చాలా ఇష్టం. నేను అలాంటి ఒక సాంగ్ చేయాలని అనుకున్నాను. అయితే బ్యానర్ పెట్టడం, పాట ప్రొడ్యూస్ చేయడం ఇలాంటి వాటిపై ఐడియా లేదు. కానీ గణేష్ మాస్టర్, లిఖిత వీళ్లంతా ముందుకు రావడంతో అన్నీ అలా కలిసొచ్చాయి. ఈ సాంగ్ మంచి విజయం సాధిస్తుందని మేమంతా నమ్ముతున్నాం. అన్నారు

హీరోయిన్ లిఖిత మాట్లాడుతూ – నువ్వు రమ్మంటే సాంగ్ లో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. ఈ పాటకు గణేష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారని చెప్పగానే వెంటనే పాటకు ఒప్పుకున్నాను. ఈ పాటను మీరంతా సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరో ధీ అభి మాట్లాడుతూ – ఇది నాకు ఫస్ట్ ఫోక్ సాంగ్. ఈ పాట లాంఛ్ కు నా ఫేవరేట్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్, సింగర్ రాహుల్ అన్న అతిథులుగా రావడం సంతోషంగా ఉంది. ఎంతోమంది హీరోలకు కొరియోగ్రాఫ్ చేసిన గణేష్ మాస్టర్ నా పాటకు కొరియోగ్రాఫ్ చేయడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ పాట ఎన్నో విధాలుగా నాకు స్పెషల్. ఈ సాంగ్ మీ అందరికీ తప్పకుంచా నచ్చుతుంది. అన్నారు.

సింగర్ రాహుల్ సిప్లిగంజ్ మాట్లాడుతూ – ఇండిపెండెంట్ మ్యూజిక్ ఎంత పాపులర్ అయ్యిందో మనకు తెలుసు. ఈ పాట చాలా బాగుంది. మంచి హిట్ కావాలని కోరుకుంటున్నా. కల్యాణ్ కీస్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఈ పాట కాన్సెప్ట్ క్రెడిట్ గణేష్ మాస్టర్ కే దక్కుతుంది. "నువ్వు రమ్మంటే" పాట ఈ టీమ్ అందరికీ పేరు తీసుకురావాలి. అన్నారు.



భాను మాస్టర్ మాట్లాడుతూ – ఈ సాంగ్ లాంఛ్ కు మా గురువుగారు గణేష్ మాస్టర్ నన్ను అతిథిగా పిలవడం సంతోషంగా ఉంది. ఆయన కళను ప్రేమించే వ్యక్తి. అందుకే స్టార్ హీరోస్ తో సినిమాలు చేసినా ఈ రోజు ఒక ఫోక్ సాంగ్ ను దాదాపు ఈ కొత్త టీమ్ తో చేశారు. ఈ పాట చాలా బాగుంది. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ – "నువ్వు రమ్మంటే" సాంగ్ చాలా బాగుంది. గణేష్ మాస్టర్ కొరియోగ్రఫీలో మంచి క్రియేటివిటీ ఉంటుంది. ఈ పాటలో ఇంకా మంచి స్టెప్స్ డిజైన్ చేశారు. పాట కాన్సెప్ట్ కొత్తగా ఉంది. ఇదే పాట మంచి కమర్షియల్ సినిమాలో ఉంటే కోట్ల రూపాయలు సంపాదించి పెడుతుంది. గణేష్ మాస్టర్ కొరియోగ్రఫీలో వర్క్ చేయడం అభి అదృష్టం. అభికి ఈ పాటతో హీరోగా మంచి పేరు తెచ్చుకోవాలి. లిఖిత అందంగా ఉంది, పాట బాగా చేసింది. నైనిక..ఇతర టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

గణేష్ మాస్టర్ మాట్లాడుతూ – నా మిత్రులు శేఖర్ మాస్టర్, రాహుల్ సిప్లిగంజ్ మా పాట లాంఛ్ కు రావడం హ్యాపీగా ఉంది. ఈ పాట ఇంత బాగా వచ్చిందంటే కారణం మా ప్రొడ్యూసర్ సంధ్యా శ్రీధర్ గారు. ఆమె ఇచ్చిన సపోర్ట్ వల్లే ఈ సాంగ్ ఇలా చేయడం సాధ్యమైంది. కల్యాణ్ కీస్ ఈ పాటను చాలా బాగా కంపోజ్ చేశారు. అభి పాట కోసం ఎంతో కష్టపడ్డారు. లిఖిత బొంబాయికి రాను పాటతో ఎంతో గుర్తింపు తెచ్చుకుంది. ఈ సాంగ్ కోసం అడగగానే చేస్తానంటూ ముందుకొచ్చింది. మంచి సాంగ్ ఇది. ఈ పాట మీ అందరికీ నచ్చాలని కోరుకుంటున్నా. అన్నారు.

భారతీయ సినీ రంగంలో సరికొత్త ప్రయోగంగా 'ది లక్ష్మణ -- అన్‌టోల్డ్ స్టోరీ'

జన తెలంగాణ సినిమా

అత్యాధునిక ఏఐ సాంకేతికతతో ఫోటోరియలిస్టిక్ విజువల్స్, రామాయణంలోని లక్ష్మణుడి వీరగాథను ఆవిష్కరించే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ 'ది లక్ష్మణ -- అన్‌టోల్డ్ స్టోరీ'. రామాయణ మహాకావ్యంలో శ్రీరాముడికి అండగా నిలిచి, ఎన్నో సాహసాలు చేసిన మహా యోధుడు, శ్రీరాముని సోదరుడు లక్ష్మణుడి జీవితంలోని వెలుగులోకి రాని విశేషాలను వెండితెరపై ఆవిష్కరించేందుకు 'ది లక్ష్మణ -- అన్‌టోల్డ్ స్టోరీ' పేరుతో ఓ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అత్యాధునిక ఏఐ సాంకేతికతను ఉపయోగించి, భారతదేశంలోనే తొలి ఫోటోరియలిస్టిక్ ఏఐ చిత్రంగా ఈ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నారు.

సరికొత్త కథనం, అత్యాధునిక సాంకేతికత, అద్భుతమైన విజువల్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ చలనచిత్ర నిర్మాణ రంగంలో ఓ కొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. రామాయణంలో లక్ష్మణుడి పాత్ర, ఆయన సాహసాలు, త్యాగాలు, వీరత్వాన్ని సరికొత్త కోణంలో ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు.

శ్రీమతి మాతా రాజేశ్వరి సమర్పణలో భూమాత ఆర్ట్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందుతోంది. పి రాధాకృష్ణ కథను అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ మాతా, నితిన్ మాతా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. బియాండ్ ఎక్స్ స్టూడియో, ఆుజూశీ.ంఱ సంస్థలు ఏఐ సాంకేతిక నిర్మాణ బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. ఈ చిత్రాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ, తమిళం, మలయాళం భాషల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని



భాషల ప్రేక్షకులకు చేరువయ్యేలా భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్నారు.

ఇటీవల ఈ చిత్ర అధికారిక పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ తన ఎక్స్ (శ) ఖాతా ద్వారా డిజిటల్‌గా విడుదల చేయగా, మల్కాజిగిరి ఎంపీ, కేంద్ర మంత్రి ఈటల రాజేందర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఒక గొప్ప యోధుడి జీవితం, ఇప్పటివరకు పెద్దగా తెలియని ఆయన వీరగాథను అత్యాధునిక ఏఐ సాంకేతికతతో ప్రపంచానికి పరిచయం చేయనున్న 'ది లక్ష్మణ -- అన్‌టోల్డ్ స్టోరీ' పై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంటోంది.

ఎవ్వరికీ లేని రికార్డు యశ్ సొంతం.. అదేంటో తెలుసా?



కన్నడ పరిశ్రమకు చెందిన యశ్ (ఖంష్ట) కేజీఎఫ్, కేజీఎఫ్ 2 చిత్రాలతో పాన్‌ఇండియా స్టార్‌గా ఎదిగారు. భాషలకతీతంగా అభిమానులను సంపాదించుకున్నారు. ప్రస్తుతం విజయవంతంగా ప్రదర్శితమవుతున్న 'రామాయణ'లో (ుఖుఖుఱు) రావణాసురుడిగా మెప్పించారు. ఈ సినిమా ద్వారా ఆయన భారతీయ నటుల్లో ఇంకెవ్వరికీ దక్కని ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకోవడం విశేషం. అదేంటో చూద్దాం.

వైష్ణవ్ తేజ్ హీరోగా 'హనుమాన్ 2'.. 'సీక్వెల్'పై బిగ్ ట్విస్ట్..!

గతంలో ఆయన నటించిన కేజీఎఫ్ 2 అయిదు భాషల్లో రూ.50 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన తొలి భారతీయ చిత్రంగా నిలిచింది. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మార్కును అందుకుంది. ఇప్పుడు 'రామాయణ' కూడా అదే ఘనత సాధించింది. ఈ అయిదు భాషల్లోనూ ఈ చిత్రం శనివారం (నవంబరు 21)తో రూ.50 కోట్ల గ్రాస్ వసూళ్లు సొంతం చేసుకుంది. దీంతో కెరీర్లో రెండు సార్లు అయిదు భాషల్లో రూ.50 కోట్లు సాధించిన ఏకైక భారతీయ నటుడిగా యశ్ ప్రత్యేకత చాటుకున్నారు. దీంతోపాటు 'కేజీఎఫ్ 2', 'రామాయణ'తో కెరీర్లో రెండు చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లు అందుకున్న నటుడిగా షారుఖ్ ఖాన్ (పఠాన్, జవాన్), ప్రభాస్ (బాహుబలి 2, కల్కి), రణ్‌వీర్ సింగ్‌ల (ధురంధర్, ధురంధర్ 2) సరసన నిలవడం గమనార్హం.

ఘనంగా అనిరుధ్ - కావ్య రిసెప్షన్.. హాజరైన సినీ, రాజకీయ ప్రముఖులు



అనిరుధ్-కావ్య వివాహ రిసెప్షన్‌కు విచ్చేసి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో రజనీకాంత్, మాజీ సీఎం స్టాలిన్, కళానిధి మారన్

ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ , సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) సీఈవో, సన్ నెట్‌పర్క్ అధినేత కళానిధిమారన్ కుమార్తె కావ్య మారన్ వివాహం బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే. శనివారం వీరి వివాహ రిసెప్షన్ చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమిళనాడు సీఎం విజయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు మాజీ సీఎంలు స్టాలిన్, పళనిస్వామి, అగ్ర నటులు రజనీకాంత్, కమల్‌హాసన్, రాధికా శరత్‌కుమార్, క్రికెటర్ భువనేశ్వర్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775